సమగ్ర సమాచార పత్రిక
www.mudranews.in

# ముద్ర

హైదరాబాద్
బుధవారం, 23.09.2026
www.mudranews.in | @mudranews
సంపుటి:13 సంచిక: 323
పేజీలు: 08 వెల: రూ. 5

## నేషనల్ ఫిల్మ్ అవార్డ్స

**టాలీవుడ్‌కు 9 జాతీయ అవార్డులు** 03

- యామీ, మమ్ముట్టి, కార్తిక్ ఆర్యన్‌లు బెస్ట్ యాక్టర్స్
- 'కల్కి 2898 ఏడీ'కి రెండు జాతీయ పురస్కారాలు
- 'పుష్ప 2', 'కమిటీ కుర్రోళ్లు'కు అవార్డుల పంట
- బెస్ట్ తెలుగు ఫిల్మ్ అవార్డు 'కమిటీ కుర్రోళ్లు' కు అందుకున్న నిహారిక



## రిమ్స్‌లో ఘోర విషాదం

**ఇద్దరు శిశువుల మృతి**

- ఎస్ఎన్‌సీయూ వార్డులో మంటలు
- 28 మందిని కాపాడిన సిబ్బంది
- షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం

02



## ఎస్సీ, ఎస్టీ చట్టంపై సుప్రీం తీర్పు

**ముందస్తు బెయిల్ నిబంధన పిటిషన్ కొట్టివేత**

- 2018 సవరణ చట్టం చెల్లుబాటును సమర్థించిన సుప్రీం
- చట్టాన్ని సవాలు చేసిన పిటిషన్‌పై కోర్టు నిరాకరణ

02




## మళ్లీ నంది అవార్డులు

**12 ఏళ్ల తర్వాత అవార్డులు**

- అనుమతిస్తూ ఏపీ ప్రభుత్వం నిర్ణయం
- 2012- 2025 వేడుకలకు గ్రీన్ సిగ్నల్
- జీవో 1843 జారీ

02



- నోటీసులకు స్పందించని 43.98 లక్షల మంది!
- స్పందించకుంటే ఓటు గల్లంతయ్యే ప్రమాదం!
- తెలంగాణలో ఓటర్లకు ఎలక్షన్ కమిషన్ వార్నింగ్!
- 53 శాతం ఓటర్ల నుంచి నో రెస్పాన్స్!
- ఓటర్లూ.. వెంటనే స్పందించండి!
- గ్రేటర్‌లో 19.47 లక్షల ఓటర్లకు టెన్షన్!
- కొడంగల్ లో 96 శాతం మంది నో రెస్పాన్స్!
- రీషెడ్యూల్ తో ఓటర్లకు మరో అవకాశం!
- ఇప్పుడు స్పందించకపోతే ఓటు పోయే ప్రమాదం!

# నోటీసులకు నో సర్!

## తెలంగాణలో 43 లక్షల ఓట్లకు ముప్పు!

**ముద్ర, తెలంగాణ బ్యూరో:**
తెలంగాణలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎన్నికల సంఘం నోటీసులు అందుకున్న వారిలో భారీ సంఖ్యలో ఓటర్లు విచారణకు హాజరుకాకపోవడం ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా నోటీసులు అందుకున్న వారిలో 43.98 లక్షల మంది.. అంటే 53 శాతం మంది గడువులోగా గుర్తింపు పత్రాలతో విచారణకు హాజరుకాలేదు. దీంతో వీరి ఓట్లు తుది ఓటర్ల జాబితాలో కొనసాగుతాయా? లేదా? అన్న ఉత్కంఠ నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా 92.88 లక్షల మంది ఓటర్లకు నోటీసులు రూపొందించగా, అందులో సుమారు 82 లక్షల మందికి నోటీసులు అందినట్లు అధికారులు వెల్లడించారు. వీరిలో 38 లక్షల మంది విచారణకు హాజరయ్యారు. వారిలో 27.44 లక్షల మంది అవసరమైన పత్రాలను సమర్పించి తమ ఓటు హక్కును కొనసాగించుకునే ప్రక్రియను పూర్తి చేసుకున్నారు. అయితే మిగిలిన వారిలో పెద్ద సంఖ్యలో ప్రజలు విచారణకు హాజరు కాలేదు.

### సీఎం నియోజకవర్గంలోనూ అదే పరిస్థితి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో సుమారు 66 వేల మందికి నోటీసులు జారీ కాగా, దాదాపు 96 శాతం మంది స్పందించలేదని సమాచారం. దీంతో అక్కడ కూడా రీషెడ్యూల్ ద్వారా మరోసారి విచారణకు అవకాశం కల్పించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### గ్రేటర్ హైదరాబాద్‌లో భారీ సంఖ్య

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనూ నోటీసులకు స్పందించని ఓటర్ల సంఖ్య భారీగా ఉంది. సుమారు 19.47 లక్షల మంది విచారణకు హాజరుకాలేదు. కుత్బుల్లాపూర్‌లో 2.48 లక్షలు, శేరిలింగంపల్లిలో 2.10 లక్షల మంది విచారణకు హాజరు కావాల్సి ఉంది.

### ఎందుకు స్పందించలేదు?

ఓటర్లు విచారణకు హాజరుకాకపోవడానికి పలు కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది. తల్లిదండ్రుల గుర్తింపు పత్రాలను కూడా తీసుకురావాలని కోరడం, కొన్నిచోట్ల బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లకుండా ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడం, ఉద్యోగాలు లేదా ఇతర కారణాలతో వలస వెళ్లిన వారు అందుబాటులో లేకపోవడం వంటి అంశాలు ప్రధానంగా కనిపిస్తున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో రెండు, మూడు రకాల గుర్తింపు పత్రాలు కోరుతున్నారనే అభ్యంతరాలు కూడా వ్యక్తమవుతున్నాయి. మిగతా 02లో




# దసరాకు కొత్త పెన్షన్లు

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

- ఒంటరి మహిళలు, వితంతువులకు పెద్దపీట
- సెర్ప్ సీఈవో దివ్యా దేవరాజన్‌కు బాధ్యతలు
- వెరిఫికేషన్ కోసం అదనపు సిబ్బంది
- తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క




**ముద్ర, హైదరాబాద్:**
తెలంగాణ ప్రభుత్వం అక్టోబర్ నుంచి కొత్త పెన్షన్లను పంపిణీ చేయాలని కీలక నిర్ణయం తీసుకుంది. దసరా పండుగకు ముందే లబ్ధిదారులకు కొత్త పెన్షన్లు అందేలా చూడాలని అధికారులను ఆదేశించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్త పెన్షన్ల అమలుకు సంబంధించిన ప్రక్రియ వేగవంతమైంది. మంత్రి సీతక్క ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. రాబోయే అక్టోబర్ నెల నుంచి అర్హులైన కొత్త లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ ప్రక్రియ అధికారికంగా ప్రారంభం కానుంది. పండుగ సమయానికి ప్రజలకు మేలు జరగాలనే ఉద్దేశంతో, దసరా పండుగకు ముందే కొత్త పెన్షన్లు అందేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. క్షేత్రస్థాయిలో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. నిర్దేశిత గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి కావాలని సూచించారు. వెరిఫికేషన్ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా ఉండేందుకు, అవసరమైతే క్షేత్రస్థాయిలో అదనపు సిబ్బందిని నియమించుకోవాలని అధికారులకు మిగతా 02లో

## దానంకే అడ్వాంటేజ్

### ఉపఎన్నికే మేలు.. గెలిస్తే మంత్రి పదవి ఖాయమేనా?

- ఖైరతాబాద్‌లో హైకోర్టు తీర్పుతో కొత్త రాజకీయ సమీకరణాలు
- సుప్రీంకోర్టులో స్టే కష్టమేనన్న న్యాయ నిపుణుల అంచనాలు
- ప్రజా తీర్పుతో రాజకీయ భవిష్యత్తును తిరిగి నిలబెట్టుకునే అవకాశం
- కాంగ్రెస్ నుంచి గెలిస్తే కేబినెట్‌లో బెర్త్‌పై జోరుగా చర్చ

**ముద్ర, తెలంగాణ బ్యూరో :**
ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై తెలంగాణ హైకోర్టు అనర్హత వేటు వేయడంతో రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చ మొదలైంది. మరో పార్టీ తరఫున బి-ఫామ్‌పై పోటీ చేసిన అంశాన్ని ప్రధాన ఆధారంగా తీసుకుని హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పు దానం రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపే అంశంగా మారింది. తొలుత ఉపఎన్నికను ఎదుర్కొనేందుకు సిద్ధమని ప్రకటించిన దానం.. మిగతా 02లో



## భారత్‌కు స్వర్ణం

**మహిళల క్రికెట్ జట్టు భారీ విజయం..** 02

- శ్రీలంకపై 147 పరుగుల విజయం
- అభినందనలు తెలిపిన ప్రధాని మోదీ, సచిన్, ధావన్, రాజ్ నాథ్ సింగ్



## లవర్‌తో వచ్చి శవమై

**ఓయోలో యువతి అనుమానాస్పద మృతి**

- ఆస్పత్రికి తీసుకొచ్చి ప్రియుడు పరార్
- యువతి ముఖం, తలపై తీవ్ర గాయాలు
- హోటల్ గదిలో రక్తపు మరకలు కలకలం
- ప్రియుడి కోసం గాలింపు

02




**నిమ్స్ వైద్యుడి**

## ఆస్తులు రూ.80 కోట్లు

03 **లక్ష్మీ భాస్కర్ పై ఏసీబీ దాడి**

- నిమ్స్ అడిషనల్ సూపరింటెండెంట్ ఇంట్లో సోదాలు
- మూడు జిల్లాల్లో 12 చోట్ల రెయిడ్స్
- నగదు, ఆస్తుల పత్రాలపై ఆరా

ముద్ర, హైదరాబాద్:



**ఇదీ AI ముద్ర**



## చక్కెర, స్వీట్ డ్రింక్స్ తగ్గించండి



చక్కెర అధికంగా ఉండే పానీయాలు, క్యాన్డ్ జ్యూస్‌లు లివర్‌పై కొవ్వు పేరుకుపోయే ప్రమాదాన్ని పెంచొచ్చు.

# లవర్‌తో వచ్చి శవమై




**ముద్ర, హైదరాబాద్ :**
హైదరాబాద్ ఐటీ హబ్ మాదాపూర్‌లో తీవ్ర కలకలం రేగింది. ప్రియుడితో కలిసి ఓయో హోటల్ గదిలో దిగిన ఓ యువతి అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. మృతదేహాన్ని అత్యవసర చికిత్స పేరుతో ఆస్పత్రికి తీసుకువచ్చిన ప్రియుడు.. ఆమె అప్పటికే చనిపోయినట్లు వైద్యులు చెప్పడంతో అక్కడికక్కడే ఆస్పత్రి సిబ్బంది కళ్లుగప్పి పారిపోయాడు. ఈ షాకింగ్ ఉదంతం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.
విశాఖపట్నానికి చెందిన షారన్ నిఖిత టోప్నో (23) అనే యువతి తన ప్రియుడు శ్రీనివాస రవితేజతో కలిసి హైదరాబాద్‌కు వచ్చింది. సోమవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో మాదాపూర్ సిద్ధిఖీ నగర్‌లోని ఓ ఓయో (OYO) హోటల్‌లో గది నంబర్ తీసుకుని చెకిన్ అయ్యారు. అయితే, అంతా బాగుందనుకునే లోపే అర్ధరాత్రి దాటిన తర్వాత కథ అడ్డం తిరిగింది. మంగళవారం వేకువజామున కొండాపూర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రి నుంచి మాదాపూర్ పోలీసులకు ఫోన్ కాల్ రావడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది.
వేకువజామున తీవ్ర అపస్మారక స్థితిలో ఉన్న నిఖితను ప్రియుడు రవితేజ, హోటల్ సిబ్బంది కలిసి ఆస్పత్రి అత్యవసర విభాగానికి తీసుకువచ్చారు. వెంటనే పరీక్షించిన వైద్యులు ఆమె అప్పటికే మృతి చెందినట్లు స్పష్టం చేశారు. యువతి చనిపోయిందనే వార్త వినగానే రవితేజ క్షణాల్లో అక్కడ నుంచి జారుకున్నాడు. ఫోన్ కూడా స్విచ్ఛాఫ్ చేసి పరారయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఆస్పత్రికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించగా, నిఖిత ముఖం, తలపై తీవ్రమైన గాయాలు, వాపులు ఉన్నట్లు గుర్తించారు.
పోలీసులు వెంటనే ఘటనా స్థలమైన మాదాపూర్ హోటల్ గదికి వెళ్లారు. అక్కడ దృశ్యాలు చూసి దిగ్భ్రాంతికి గురయ్యారు. గదిలోని గోడలపై, బెడ్‌షీట్‌పై రక్తపు మరకలు స్పష్టంగా కనిపించాయి. రవితేజతో గొడవ జరగడం వల్లే దాడి చేసి హత్య చేసి ఉంటాడనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పోలీసులు వెంటనే క్లూస్ టీమ్‌ను రప్పించి వేలిముద్రలు, ఇతర కీలక సాక్ష్యాలను సేకరించారు.
పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. నిఖిత మరణానికి అసలు కారణం ఏంటి? ప్రియుడితో గొడవైందా? లేక వేరే ఏదైనా కోణం ఉందా? అనే విషయాలు పోస్టుమార్టం నివేదిక వచ్చాకే స్పష్టం అవుతాయని పోలీసులు తెలిపారు. పరారీలో ఉన్న రవితేజ కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి, ఐటీ కారిడార్ పరిసరాల్లోని సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలిస్తూ ముమ్మరంగా గాలిస్తున్నారు.

# ఆదిలాబాద్ రిమ్స్‌లో ఘోర విషాదం



**ముద్ర, ఆదిలాబాద్ :**
తెలంగాణలోని ఆదిలాబాద్ రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్)లో సోమవారం అర్ధరాత్రి ఘోర విషాదం చోటు చేసుకుంది. ఆసుపత్రిలోని స్పెషల్ న్యూబార్న్ కేర్ యూనిట్ (ఎస్ఎన్‌సీయూ)లో అగ్నిప్రమాదం జరగడంతో ఇద్దరు నవజాత శిశువులు మరణించారు. అప్రమత్తమైన సిబ్బంది వార్డులోని మరో 28 మంది చిన్నారులను సురక్షితంగా బయటకు తరలించడంతో పెను ప్రమాదం తప్పింది.
సోమవారం రాత్రి సుమారు 11:50 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రాథమిక సమాచారం ప్రకారం ఎయిర్ కండిషనర్ (ఏసీ)లో ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు అధికారులు భావిస్తున్నారు. కొద్దిసేపట్లోనే వార్డు మొత్తం దట్టమైన పొగ, అగ్నికీలలతో నిండిపోయింది.
అయితే, ప్రమాదానికి కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదని, దర్యాప్తు తర్వాతే స్పష్టత వస్తుందని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ దురదృష్టకర ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై లోతుగా విచారణ జరుపుతున్నారు. ముఖ్యంగా ఎస్ఎన్‌సీయూలోని ఎలక్ట్రికల్ వ్యవస్థ, ఏసీ పరికరాలు, అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లు సరిగ్గా ఉన్నాయా? లేదా? అనే కోణంలో దర్యాప్తు సాగనుంది. ఈ మరణాలకు సిబ్బంది నిర్లక్ష్యం ఏమైనా కారణమా? అనే అంశాన్ని కూడా తేల్చనున్నారు.

**సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి..**
రిమ్స్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ఇద్దరు శిశువులు మృతి చెందడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనలో ప్రభావితమైన మిగతా చిన్నారులందరికీ అత్యుత్తమ వైద్యం అందించాలని, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదంపై ఉన్నతస్థాయి విచారణ జరిపి, సమగ్ర నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆసుపత్రుల్లో ఫైర్, ఎలక్ట్రికల్ భద్రతా చర్యలను పటిష్ఠం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మాజీ మంత్రి జోగు రామన్న ప్రమాదం జరిగిన రిమ్స్‌ను సందర్శించి విచారం వ్యక్తం చేశారు.

# భారత్ కు స్వర్ణం

**ముద్ర, ఢిల్లీ :**
భారత మహిళా క్రికెట్ జట్టు మరోసారి తన సత్తా చాటింది. ఆసియా క్రీడలు–2026 మహిళల టీ20 క్రికెట్ ఫైనల్లో శ్రీలంకను ఏకంగా 147 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించి స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. ఈ విజయంతో భారత్‌కు ప్రస్తుత ఆసియా క్రీడల్లో తొలి స్వర్ణ పతకం లభించింది. అంతేకాదు.. ఆసియా క్రీడల్లో మహిళల క్రికెట్‌లో భారత్ వరుసగా రెండోసారి చాంపియన్‌గా నిలిచింది.

**బ్యాట్‌తో చెలరేగిన అమ్మాయిలు**
టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 216 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్లు స్మృతి మంధాన, షఫాలీ వర్మ భారత ఇన్నింగ్స్‌కు అదిరిపోయే ఆరంభం అందించారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 99 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. మంధాన 45 బంతుల్లో 79 పరుగులు చేసి అద్భుత ఇన్నింగ్స్ ఆడగా.. షఫాలీ వర్మ 29 బంతుల్లో 48 పరుగులు చేసింది. చివర్లో రిచా ఘోష్ కేవలం 22 బంతుల్లోనే అజేయంగా 49 పరుగులు చేసి స్కోరును 216కు చేర్చింది.

**69 పరుగులకే శ్రీలంక ఆలౌట్**
217 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక భారత బౌలర్ల ధాటికి నిలవలేకపోయింది. 15.4 ఓవర్లలో కేవలం 69 పరుగులకే ఆలౌటైంది. దీప్తి శర్మ అద్భుతంగా బౌలింగ్ చేసి 4 ఓవర్లలో కేవలం 6 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టింది. షఫాలీ వర్మ రెండు వికెట్లు తీసి బ్యాట్‌తో పాటు బంతితోనూ రాణించింది. దీంతో భారత్ 147 పరుగుల భారీ విజయాన్ని నమోదు చేసింది.



**మంధాన ఖాతాలో చారిత్రక రికార్డు**
ఈ ఫైనల్ భారత జట్టు విజయంతో పాటు స్మృతి మంధానకు కూడా ప్రత్యేకంగా నిలిచింది. శ్రీలంకతో మ్యాచ్‌లో 79 పరుగులు చేసిన ఆమె అంతర్జాతీయ క్రికెట్‌లో 11 వేల పరుగులు పూర్తి చేసిన తొలి మహిళా క్రికెటర్‌గా చరిత్ర సృష్టించింది.

**ప్రముఖుల అభినందనలు**
భారత మహిళల అద్భుత విజయంపై దేశవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భారత మహిళా జట్టుకు అభినందనలు తెలిపారు. జట్టు సమష్టి ప్రదర్శనను సచిన్ ప్రశంసించగా, ధావన్ వరుసగా రెండోసారి స్వర్ణం సాధించడాన్ని అభినందించారు. రాజ్‌నాథ్ సింగ్ కూడా జట్టు విజయంపై శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా భారత మహిళా క్రికెట్ జట్టు విజయాన్ని అభినందించారు. మహిళా క్రికెట్‌లో భారత అమ్మాయిలు సాధిస్తున్న విజయాలు దేశంలోని మరెంతో మంది యువతులకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి.
**బ్యాట్‌తో పరుగుల వరద..**
**బంతితో వికెట్ల వేట..**
**చివరికి మెడలో స్వర్ణం!**
హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత మహిళా జట్టు మరోసారి ఆసియా క్రీడల్లో త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించింది. మన అమ్మాయిలు బంగారం తెచ్చారు.. భారత్‌కు స్వర్ణ గౌరవం అందించారు!



## ఎస్సీ, ఎస్టీ చట్టంపై సుప్రీంకోర్టు కీలక తీర్పు

**ముద్ర, ఢిల్లీ :**
ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) సవరణ చట్టం–2018ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను దేశ అత్యున్న న్యాయస్థానం సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. చట్టంలోని కఠిన నిబంధనలను పునరుద్ధరించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన వ్యాజ్యాన్ని విచారించేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. అయితే, చట్టంలోని కఠిన నిబంధనలను సవాలు చేస్తూ పిటిషనర్ కోర్టులో పలు అంశాలను ప్రస్తావించారు. ముందస్తు బెయిల్ మంజూరుపై నిషేధం వంటి నిబంధనలు వ్యతిరేక వివక్ష కిందకు వస్తాయని వాదించారు. అదేవిధంగా, దేశంలో ఈ చట్టం కింద నేర నిరూపణ రేటు తక్కువగా ఉందని, ఇది దుర్వినియోగమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి దాదాపు రూ.490 కోట్లు నష్టపరిహారంగా పంపిణీ చేసినట్లు కూడా కోర్టుకు సమర్పించారు.

**న్యాయస్థానం తీర్పు..**
ఈ పిటిషన్‌ను పరిశీలించిన చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించేందుకు నిరాకరించింది. 2018 నాటి సవరణ చట్టం యొక్క చెల్లుబాటును సుప్రీంకోర్టు ఇప్పటికే 2020లో సమర్థించిందని బెంచ్ గుర్తుచేసింది. ఈ నేపథ్యంలో పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లుగా ప్రకటించింది.




## దసరాకు కొత్త పెన్షన్లు

(మొదటి పేజీ తరువాయి)
సూచించారు. ఈ మొత్తం ప్రక్రియ పకడ్బందీగా జరిగేలా చూసే బాధ్యతను సెర్ప్ సీఈవో దివ్యా దేవరాజన్‌కు అప్పగిస్తూ మంత్రి ఆదేశాలిచ్చారు. దరఖాస్తు చేసుకున్న వారిలో పూర్తి స్థాయిలో అర్హత కలిగిన ఒంటరి మహిళలు, వితంతువులకు ఈ పథకం కింద ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి పెన్షన్లు మంజూరు చేయనున్నారు. పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క నిజమైన అర్హులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందేలా పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వం, మంత్రుల ఆదేశాల మేరకు యంత్రాంగం దసరా నాటికి కొత్త పెన్షన్ల పంపిణీని పూర్తి చేయడానికి యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి ఆలస్యం లేకుండా పింఛను అందేలా చూడడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతోంది.

## దానంకే అడ్వాంటేజ్

(మొదటి పేజీ తరువాయి)
అనంతరం న్యాయ నిపుణుల సలహాతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే కేసులో దస్తావేజు ఆధారాలు ఉండటంతో తక్షణ స్టే లభించడం అంత సులభం కాదన్న అభిప్రాయాలు న్యాయవర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో కోర్టుల్లో సుదీర్ఘంగా న్యాయపోరాటం చేయడం కంటే, ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ఉపఎన్నికను ఎదుర్కోవడమే దానం రాజకీయ భవిష్యత్తుకు ఉపయోగకరమనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది.

**గెలిస్తే రాజకీయంగా కొత్త మలుపు**
ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా దానం నాగేందర్ విజయం సాధిస్తే.. ఆయన రాజకీయ ప్రస్థానానికి అది కీలక మలుపుగా మారే అవకాశం ఉంది. ప్రజల తీర్పుతో మళ్లీ అసెంబ్లీలోకి అడుగుపెడితే, తనపై ఉన్న రాజకీయ విమర్శలకు ప్రజా మద్దతుతో సమాధానం ఇచ్చినట్లవుతుందని ఆయన వర్గాలు భావిస్తున్నాయి. అదే సమయంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బలమైన బీసీ నాయకుడికి మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించాలన్న రాజకీయ సమీకరణాలు కలిసివస్తే.. దానం నాగేందర్‌కు కేబినెట్‌లో చోటు దక్కే అంశం తెరపైకి రావచ్చు. అయితే మంత్రి పదవి తుది నిర్ణయం ముఖ్యమంత్రి, పార్టీ అధిష్ఠానం నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుంది.

**ఖైరతాబాద్‌లో పట్టు..**
**కాంగ్రెస్‌కు కలిసొచ్చే అంశమేనా?**
ఖైరతాబాద్ నియోజకవర్గంలో దానం నాగేందర్‌కు ఉన్న దీర్ఘకాలిక రాజకీయ పరిచయాలు, స్థానిక అనుచరగణం ఉపఎన్నికలో కీలకంగా మారే అవకాశం ఉంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ యంత్రాంగం, ప్రభుత్వ సంక్షేమ–అభివృద్ధి కార్యక్రమాలు కూడా ఆయనకు ప్రచారంలో బలంగా నిలిచే అంశాలుగా కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు బీఆర్ఎస్, బీజేపీలు కూడా ఉపఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకునే అవకాశం ఉంది. దీంతో దానం నాగేందర్‌కు పోటీ అంత సులభం కాదనే వాదన కూడా ఉంది.

**కోర్టా? ప్రజా కోర్టా?**
సుప్రీంకోర్టులో న్యాయపోరాటం కొనసాగించడంతో పాటు ఉపఎన్నిక రాజకీయ అవకాశాలపైనా దానం వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రజా తీర్పుతో మళ్లీ అసెంబ్లీలోకి రావడం ద్వారా రాజకీయంగా తన స్థానాన్ని బలోపేతం చేసుకోవచ్చన్నది ఆయన అనుచరుల అభిప్రాయం. ఉపఎన్నికలో విజయం సాధిస్తే.. ఖైరతాబాద్‌లో సీటుతో పాటు సెక్రటేరియట్‌లో మంత్రి కుర్చీకి దానం నాగేందర్‌కు మార్గం సుగమమవుతుందా? అన్నదే ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర చర్చగా మారింది.

# మళ్లీ నంది అవార్డులు

**ముద్ర, అమరావతి :**
ఏపీలో నంది అవార్డుల సందడి మొదలుకానుంది. సినీ, టీవీ రంగాలకు ఏపీ సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. ఆంధ్రప్రదేశ్‌లో నంది అవార్డుల నిర్వహణకు అనుమతినిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2012 నుంచి 2024 వరకు పెండింగ్‌లో ఉన్న నంది అవార్డులతో పాటు, 2025 అవార్డులను ఒకేసారి నిర్వహించేందుకు సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 2012–2016 కాలానికి చెందిన నంది, జాతీయ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నవంబర్ 2026లో విజయవాడలో నిర్వహించనున్నట్లు పేర్కొంది. 2017–2024, 2025 సంవత్సరాల నంది అవార్డులకు సంబంధించి జ్యూరీ కమిటీల ఏర్పాటును సెప్టెంబర్ 2026 నాటికి పూర్తి చేయాలని ఆదేశించింది. 2017–2024, 2025 అవార్డుల విజేతల జాబితాను నవంబర్ 2026లో అధికారికంగా ప్రకటించాలని ఉత్తర్వుల్లో వెల్లడించింది.
2017 నుంచి 2024 సంవత్సరాలకు సంబంధించి ప్రతి ఏడాదికి గాను 1వ, 2వ ఉత్తమ ఫీచర్ ఫిల్మ్‌లు, రెండు స్పెషల్ జ్యూరీ అవార్డులను మాత్రమే అందజేయనున్నట్లు ఉత్వర్వుల్లో పేర్కొంది. టీవీ విభాగంలో 2017–2024 కాలానికి ప్రతి ఏటా 1వ, 2వ ఉత్తమ మెగా సీరియళ్లు, రెండు స్పెషల్ జ్యూరీ అవార్డులను ప్రదానం చేయనున్నట్లు తెలిపింది. నంది ఫిల్మ్ అవార్డుల (2017–2024 & 2025) వేడుకను డిసెంబర్ 2026లో అమరావతి / విజయవాడలో నిర్వహించనున్నట్లు ఉత్తర్వుల్లో వెల్లడించింది. అలాగే, నంది టీవీ అవార్డుల (2017–2024 & 2025) ప్రదానోత్సవాన్ని డిసెంబర్ 2026లో తిరుపతిలో నిర్వహించనున్నట్లు ఏపీ ప్రభుత్వం ఉత్వర్వుల్లో పేర్కొంది.




# నోటీసులకు నో 'సర్'!

(మొదటి పేజీ తరువాయి)
**మరో 10 లక్షల మందికి నోటీసులు**
ఇదిలా ఉండగా, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా రాష్ట్రంలో ఇంకా సుమారు 10 లక్షల మందికి నోటీసులు అందించాల్సి ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే నోటీసులు అందుకున్నప్పటికీ విచారణకు హాజరుకాని వారికి రీషెడ్యూల్ ద్వారా మరో అవకాశం కల్పించనున్నట్లు అధికారులు సూచిస్తున్నారు.
**ఓటర్లకు కీలక సూచన**
గడువులోగా విచారణకు హాజరుకాని వారు రీషెడ్యూల్ ద్వారా తమకు కేటాయించిన అవకాశాన్ని వినియోగించుకుని అవసరమైన పత్రాలతో హాజరు కావాలని అధికారులు సూచిస్తున్నారు. ఓటు హక్కు కొనసాగాలంటే అర్హతను నిరూపించుకునే ప్రక్రియను పూర్తి చేయడం కీలకం. తుది జాబితా సిద్ధమయ్యేలోపు స్పందించకపోతే ఓటరు జాబితాలో తమ పేరు విషయంలో సమస్యలు తలెత్తే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. 43 లక్షల మందికి పైగా స్పందించకపోవడం.. తెలంగాణ ఓటర్ల జాబితా సవరణలో ఇప్పుడు అతిపెద్ద సవాలుగా మారింది.

## రిఫైన్డ్ కార్బోహైడ్రేట్లకు దూరంగా ఉండండి

మైదా, అధికంగా ప్రాసెస్ చేసిన కార్బో హైడ్రేట్లను తగ్గించి హోల్‌గ్రెయిన్స్‌కు ప్రాధాన్యం ఇవ్వడం మంచిది.



## చేనేత సమస్యలు పరిష్కరించాలి



**ముద్ర, హైదరాబాద్:** చేనేత సంఘాల క్యాష్ క్రెడిట్ రుణాలను మాఫీ చేయడంతో పాటు త్రిఫ్ట్ పథకంలో ప్రభుత్వం చెల్లించాల్సిన రికరింగ్ డిపాజిట్ మొత్తాన్ని కార్మికుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతికుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సంఘం రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. 17 నెలలుగా కార్మికులు త్రిఫ్ట్ పథకంలో డిపాజిట్ చేస్తున్నా ప్రభుత్వం రెండు నెలలకే చెల్లింపులు చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సహకార సంఘాలపై ఉన్న సుమారు రూ.50 కోట్ల క్యాష్ క్రెడిట్ రుణాలను మాఫీ చేయాలని కోరారు. నేతన్న భరోసాను 2024 జనవరి నుంచి అమలు చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల పథకంలో హౌస్ కమ్ వర్క్ షెడ్ మంజూరు చేయాలని, రూ.5 లక్షల ఆరోగ్య బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ చట్టాన్ని కచ్చితంగా అమలు చేసి చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు. దసరాలోగా సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని శాంతికుమార్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ గంజి మురళీ ధర్ నివేదిక ప్రవేశ పెట్టగా రాష్ట్ర కార్యదర్శి శ్రీ ముషం నరహరి గారు వందన సమర్పణ చేశారు. శ్రీ బడుగు శంకరయ్య, శ్రీ గుర్రం నర్సింహా, శ్రీ కర్నాటి వెంకటేషం, శ్రీ వర్కాల చంద్ర శేఖర్, శ్రీ వనం ఉపేందర్, శ్రీ మాచర్ల సారయ్య,sr శ్రీ కె మద్దిలేటి గారలు రాష్ట్ర కమిటీ సమావేశంలో పాల్గొన్నారు

## సెప్టెంబర్ 23న న్యాయవాదుల ధర్నా



**ముద్ర, రామన్నపేట,** : న్యాయవాదుల సంక్షేమం కోసం సెప్టెంబర్ 23న రాష్ట్రంలోని అన్ని కోర్టు కాంప్లెక్స్‌ల ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (AILU) రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి తెలిపారు. రామన్నపేటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. న్యాయవాది మరణం లేదా పదవీ విరమణ సమయంలో రూ.25 లక్షల సంక్షేమ నిధి, రూ.5 లక్షల వైద్య సాయం, జూనియర్ న్యాయవాదులకు ఐదేళ్ల పాటు నెలకు రూ.10 వేల స్టైపెండ్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ఐలు జిల్లా ఉపాధ్యక్షులు పాల్వంచ జగతయ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు యాదాసు యాదయ్య, గడ్డం నరసయ్య, అంకం నరేష్, కిరణ్ కుమార్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మిస్కిన్ అహ్మద్ కు జాతీయ అమేజ్ అవార్డు..

**నేడు న్యూఢిల్లీలో ప్రదానం...**



**ముద్ర, సిద్దిపేట :** సిద్దిపేటకు చెందిన ప్రముఖ ఉర్దూ సాహిత్య ప్రేరకులు సయ్యద్ మిస్కిన్ అహ్మద్ జాతీయ ఆమేజ్ అవార్డుకు ఎంపికయ్యారు. న్యూఢిల్లీలోని ఇండియన్ ఇస్లామిక్ కల్చరల్ సెంటర్లో ఈనెల 22న సాయంత్రం 5 గంటలకు ఆయన ఈ పురస్కారాన్ని అందుకుంటారు. ఈ మేరకు అమేజ్ ఫౌండేషన్ డైరెక్టర్ రాఘవేంద్ర ద్వివేది, కన్వీనర్ షాహిద్ అంజుమ్ లు ఆహ్వానంలో ప్రకటించారు. జాతీయస్థాయిలో ఉర్దూ భాష అభివృద్ధికి, సంస్కృతి వికాసానికి మిస్కిన్ అహ్మద్ చేస్తున్న కృషికి గుర్తింపుగా పురస్కారాన్ని ఎంపిక చేసినట్టు తెలిపారు. సిద్దిపేట కు చెందిన మిస్కిన్ అహ్మద్ ప్రతి సంవత్సరం జాతీయ స్థాయిలో ఉర్దూ కవి సమ్మేళనాన్ని , ముసాయిరాలను నిర్వహిస్తున్నారు. పాల్గొన్న కవులను సత్కరిస్తున్నారు. అదేవిధంగా ఉర్దూ కవుల రచనలను వెలుగు లోకి తీసుకురావడానికి అవసరమైన సాయాన్ని అందిస్తున్నారు. సిద్దిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ గా పనిచేసిన మిస్కిన్ అన్ని వర్గాలతో కలిసిమెలిసి ఉంటూ ఉర్దూ భాష అభివృద్ధికి విశిష్టమైన కృషి చేస్తున్నారు.

## నిమ్స్ వైద్యుడిపై ఏసీబీ దాడి..

**దాదాపు రూ.80 కోట్లకుపైగా విలువైన స్థిర, చరాస్తుల ను గుర్తింపు**

**ముద్ర, హైదరాబాద్ :** నిమ్స్ వైద్యుడు, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నోరి లక్ష్మీభాస్కర్ వద్ద భారీగా ఆస్తులు ఉన్నట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు. లక్ష్మీ భాస్కర్ నివాసంతో పాటు మరో ఏడు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించిన అధికారులు.. దాదాపు రూ.80 కోట్లకుపైగా విలువైన స్థిర, చరాస్తుల ను గుర్తించినట్టు సమాచారం.కూకట్‌పల్లిలో రెండు విలాసవంతమైన ఫ్లాట్లు, మణికొండ, పేట్ బషీర్‌బాద్, కూకట్‌పల్లిలో 5 అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్లు, యాదాద్రి, నందిగామ, శామీర్‌పేట ప్రాంతాల్లో 4 ఓపెన్ ప్లాట్లు, విశాఖలో 800 గజాల స్థలం, బ్యాంకు ఖాతాల్లో రూ.41లక్షలు, పోస్టాఫీస్ ఖాతాల్లో రూ.12 లక్షల డిపాజిట్లు, ప్రైవేటు సంస్థలో రూ.35లక్షల మేర పెట్టుబడులతో పాటు 517 గ్రాముల బంగారం, 3 కార్లు, 4 బైక్‌లు ఉన్నట్టు గుర్తించారు. బహిరంగ మార్కెట్‌లో ఆయన ఆస్తుల విలువ రూ.80 కోట్లకు పైగా ఉంటుందని ఏసీబీ అధికారులు తెలిపారు. నిమ్స్‌లో డా.లక్ష్మీభాస్కర్ సుమారు 20 ఏళ్లుగా పనిచేస్తున్నారు. గత ఐదేళ్లుగా డిప్యూటీ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలోనూ ఆయనపై పలు ఆరోపణలు వచ్చాయి.

## భారీ వర్షాలతో అధికార యంత్రాంగం అప్రమత్తం

**ముద్ర, హైదరాబాద్:** నగరంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సీఎం ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. మూడు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, హైడ్రా, పోలీసు అధికారులు సమన్వయంతో పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు. రహదారులు, జంక్షన్లు, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవకుండా తక్షణ చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట సిబ్బంది, యంత్రాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. విద్యుత్ అంతరాయం, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, నాలాలు, డ్రైనేజీల్లో నీటి ప్రవాహానికి ఆటంకాలు లేకుండా చూడాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల కోసం సహాయక బృందాలను సిద్ధంగా ఉంచాలని, కంట్రోల్ రూమ్‌లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సీఎం స్పష్టం చేశారు.

# 72వ జాతీయ చలనచిత్ర అవార్డులు.. టాలీవుడ్‌కు 9 జాతీయ అవార్డులు

**ముద్ర, హైదరాబాద్ :** భారతీయ సినీ రంగంలో ప్రతిష్ఠాత్మకంగా భావించే 72వ నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ వేడుక మంగళవారం గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో ఘనంగా జరిగింది. స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా విజేతలకు అవార్డులు అందజేశారు. తొలిసారిగా ఢిల్లీ వెలుపల నేషనల్ అవార్డ్స్ వేడుక నిర్వహించడం విశేషం.

ఈసారి తెలుగు సినిమాలు జాతీయ స్థాయిలో సత్తా చాటాయి. 'కల్కి 2898 ఏడీ', 'కమిటీ కుర్రోళ్లు', '35-చిన్న కథ కాదు', 'పుష్ప: ది రూల్ పార్ట్-2', 'లక్కీ భాస్కర్' తదితర చిత్రాలకు వివిధ విభాగాల్లో అవార్డులు దక్కాయి. మొత్తంగా టాలీవుడ్‌కు 9 జాతీయ అవార్డులు లభించాయి.

ప్రభాస్ నటించిన 'కల్కి 2898 ఏడీ' ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా నిలవడంతో పాటు ప్రొడక్షన్ డిజైన్ విభాగంలోనూ అవార్డు సొంతం చేసుకుంది. 'పుష్ప 2'కు ఒరిజినల్ స్క్రీన్‌ప్లే, కాస్ట్యూమ్ డిజైన్ అవార్డులు దక్కాయి.



'కమిటీ కుర్రోళ్లు' ఉత్తమ తెలుగు చిత్రంగా, మేకప్ విభాగంలోనూ గుర్తింపు పొందింది. '35-చిన్న కథ కాదు' ఉత్తమ బాలల చిత్రంగా నిలిచింది. ఈ చిత్రానికి చెందిన అరుదేవ్ పొతుల ఉత్తమ బాల నటుల జాబితాలో చోటు దక్కించుకున్నారు. 'లక్కీ భాస్కర్'కు ఉత్తమ సంభాషణల విభాగంలో అవార్డు లభించింది.

ఇక నటన విభాగంలో 'భ్రమయుగం'కు మమ్ముట్టి, 'చందూ ఛాంపియన్'కు కార్తిక్ ఆర్యన్ సంయుక్తంగా ఉత్తమ నటులుగా ఎంపికయ్యారు. 'ఆర్టికల్ 370'లో నటనకు యామీ గౌతమ్ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు. ఇదే చిత్రానికి ఉత్తమ చిత్రం అవార్డు కూడా దక్కింది.

'అమరన్' చిత్రానికి రాజ్‌కుమార్ పెరియసామి ఉత్తమ దర్శకుడిగా ఎంపికయ్యారు. ఈ సినిమాకు బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, ఎడిటింగ్ విభాగాల్లోనూ అవార్డులు లభించాయి. మరోవైపు కన్నడ సినీ దిగ్గజం అనంత్ నాగ్‌కు 2024 సంవత్సరానికి దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు ప్రదానం చేశారు. దీంతో ఈ ఏడాది జాతీయ అవార్డుల వేడుక భారతీయ సినీ రంగంలోని పలు భాషల చిత్రాలకు ఘన గుర్తింపుగా నిలిచింది.

## హైదరాబాద్‌లో భారీ వర్షాలు..

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : పొన్నం**



**ముద్ర, హైదరాబాద్:** హైదరాబాద్‌లో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నగర ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్లతో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. వాటర్ లాగింగ్ ప్రాంతాల్లో సిబ్బందిని అందుబాటులో ఉంచి నిలిచిన నీటిని వెంటనే తొలగించాలని ఆదేశించారు. విద్యుత్, జీహెచ్ఎంసీ, హైడ్రా, పోలీస్, ట్రాఫిక్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గణేశ్ నిమజ్జన కార్యక్రమాల నేపథ్యంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. అత్యవసరం కాని ప్రయాణాలను ప్రజలు వాయిదా వేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

# ఖేలో తెలంగాణకు శ్రీకారం

**ముద్ర, హైదరాబాద్ :** తెలంగాణలో క్రీడా సంస్కృతిని విస్తృతం చేయడంతో పాటు ప్రజల దైనందిన జీవితంలో ఫిట్‌నెస్‌ను భాగం చేయాలనే లక్ష్యంతో క్రీడా శాఖ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో "ఖేలో తెలంగాణ" నిరంతర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సచివాలయంలో క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేసీ రంజన్, స్పోర్ట్స్ అథారిటీ ఎండీ డాక్టర్ సోనీ బాలాదేవి, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**రోజుకు 30 నిమిషాల ఫిట్‌నెస్**

"ఖేలో తెలంగాణ బంధన్" ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యం, ఫిట్‌నెస్ కోసం రోజుకు కనీసం 30 నిమిషాలు కేటాయించేలా ప్రోత్సహించనున్నారు. వయస్సుతో సంబంధం లేకుండా వాకింగ్, జాగింగ్, యోగా వంటి వ్యాయామాలను అలవాటుగా మార్చేలా దీనిని ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దనున్నారు.

**9+9+9 ఫిట్‌నెస్ ఛాలెంజ్**

కార్యక్రమంలో భాగంగా 9+9+9 ఫిట్‌నెస్ ఛాలెంజ్ నిర్వహించనున్నారు. పాల్గొనేవారు 27 సెకండ్ల వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి, 9 మంది మిత్రులను ట్యాగ్ చేయడంతో పాటు మరో 9 మందిని ఛాలెంజ్‌కు ఆహ్వానించాలి. ఇలా ఫిట్‌నెస్ సందేశాన్ని ఒకరి నుంచి మరొకరికి విస్తరించేలా కార్యక్రమాన్ని రూపొందించారు.

**వివిధ క్రీడల్లో లీగ్‌లు**

ఖేలో తెలంగాణను నిరంతర క్రీడా ఉద్యమంగా ముందుకు



తీసుకెళ్లేందుకు రెజ్లింగ్, బాక్సింగ్, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, జూడో, బాస్కెట్‌బాల్, అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, సైక్లింగ్, యోగాసన తదితర క్రీడల్లో లీగ్ పోటీలు నిర్వహించనున్నారు. పాఠశాల స్థాయి నుంచి అన్ని వయస్సుల వారికి క్రీడల్లో పాల్గొనే అవకాశాలు కల్పించనున్నారు.ఫిట్‌నెస్‌ను జీవనశైలిలో భాగం చేయడం, క్రీడలను ప్రజలకు చేరువ చేయడం, క్రీడా ప్రతిభకు వేదికలు కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలను దశలవారీగా కొనసాగించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు క్రీడాభిమానులు, క్రీడాకారులు, విద్యార్థులు, యువత, విద్యాసంస్థలు, క్రీడా సంఘాలు, ఫిట్‌నెస్ ప్రేమికులు, యావత్తు తెలంగాణ క్రీడా సమాజం భాగస్వాములు కావాలని క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి క్రీడా సలహాదారులు జితేందర్ రెడ్డి క్రీడల శాఖ ప్రత్యేక ముఖ్యం స్పోర్ట్స్ అండి సోనీ బాలాదేవిలు విజ్ఞప్తి చేశారు.

## రిమ్స్ బాధితులకు మంత్రి పైసా సాయం చేయలేదు

**రిమ్స్ ఘటనపై కవిత ఆగ్రహం**



**ముద్ర, హైదరాబాద్:** ఆదిలాబాద్ రిమ్స్‌లో ముగ్గురు చిన్నారులు మృతి చెందిన ఘటన మానవ తప్పిదమేనని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. డాక్టర్లు, సిబ్బంది నిర్లక్ష్యం కంటే హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ నిర్లక్ష్యమే బాధించిందన్నారు. మంత్రి బాధిత కుటుంబాలను పరామర్శించినా ఎలాంటి ఆర్థిక సాయం ప్రకటించలేదని విమర్శించారు. ఏసీ మెయింటెనెన్స్ లోపం వల్లే ఘటన జరిగిందని, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రులపై సమగ్ర ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు బుధవారం ఆదిలాబాద్ వెళ్తున్నట్లు తెలిపారు. పార్టీ తరఫున ఒక్కో కుటుంబానికి రూ.50 వేల చొప్పున సాయం అందిస్తామని ప్రకటించారు.

## బీఆర్ఎస్ వైఫల్యాలే నీటి సంక్షోభానికి కారణం

**ముద్ర, హైదరాబాద్:** తెలంగాణలో ప్రస్తుత నీటి సంక్షోభానికి ఎల్‌నినో ప్రభావంతో పాటు గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల వైఫల్యాలు కూడా కారణమని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సచివాలయంలో విలేకరులతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. వరద నీటిని నిల్వ చేసుకునేందుకు అవసరమైన రిజర్వాయర్లను నిర్మించకపోవడంతో రాష్ట్రం నష్టపోయిందన్నారు.జూరాల నుంచి చేపట్టాల్సిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును శ్రీశైలానికి మార్చడం వల్ల నిర్మాణ వ్యయం, విద్యుత్ భారం పెరగడంతో పాటు నీటి లభ్యతపై అనిశ్చితి ఏర్పడిందన్నారు. రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినప్పటికీ ప్రాజెక్టులో మూడో వంతు పనులు కూడా పూర్తికాలేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కేంద్ర జల సంఘానికి సమర్పించిన డీపీఆర్‌లో ప్రాజెక్టు అంచనా రూ.55 వేల కోట్లుగా ఉందని, పూర్తి చేయడానికి రూ.70-80 వేల కోట్లు అవసరమవుతాయని తెలిపారు.కృష్ణా జలాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం 280.7 టీఎంసీల నీటిని వినియోగించిందని, జలహక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని ఉత్తమ్ చెప్పారు. జూన్ 2028



నాటికి ఎస్ఎల్‌బీసీ సొరంగాన్ని పూర్తి చేసి నల్లగొండకు సాగునీరు అందిస్తామని వెల్లడించారు. జూరాలపై ఆధారపడిన పంటలను కాపాడేందుకు కర్ణాటక నుంచి నారాయణపూర్ నీటిని విడుదల చేయాలని కోరినట్లు తెలిపారు. ప్రతి చుక్క నీటినీ జాగ్రత్తగా వినియోగిస్తూ రైతులు, ప్రజల అవసరాలను తీర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు.

# పట్టణాలే గ్రోత్ ఇంజిన్లు: చంద్రబాబు

- వీకెండ్ ఎకానమీ పెంచేలా చర్యలు చేపట్టాలి
- అర్బన్ ప్రాస్పెరిటీ విభాగంగా పట్టణాభివృద్ధి శాఖను తీర్చిదిద్దాలి
- పట్టణ స్థానిక సంస్థల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- రాష్ట్రంలోని మున్సిపాల్టీలు-కార్పొరేషన్లలో రూ.11,359 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించిన సీఎం
- కుప్పం నుంచి వర్చువల్ గా అభివృద్ధి పనులను ప్రారంభించిన ముఖ్యమంత్రి

**ముద్ర, కుప్పం,** : పట్టణాలు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి గ్రోత్ ఇంజిన్లుగా మారేలా చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. కుప్పం నుంచి మంగళవారం రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో రూ.11,359 కోట్ల అభివృద్ధి పనులను వర్చువల్‌గా ప్రారంభించారు. పట్టణాల్లో లివబిలిటీ, పరిశుభ్రత, రవాణా, తాగునీటి సౌకర్యాలను మెరుగుపరచాలని అన్నారు. వారాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరిగేలా 'వీకెండ్ ఎకానమీ'పై దృష్టి పెట్టాలని సూచించారు.




మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్-అర్బన్ డెవలప్‌మెంట్ శాఖను 'అర్బన్ ప్రాస్పెరిటీ విభాగం'గా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. 2027 నాటికి టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని, పట్టణాల్లో 24 గంటల సురక్షిత తాగునీరు అందించే లక్ష్యంతో జల్ జీవన్ మిషన్‌ను పూర్తి చేయాలని ఆదేశించారు. 2047 నాటికి ప్రతి మున్సిపాలిటీని 'స్వర్ణ మున్సిపాలిటీ'గా తీర్చిదిద్దడమే లక్ష్యమని సీఎం తెలిపారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
సమగ్ర సమాచార పత్రిక 'ముద్ర' లో పని చేయాలనుకునే
జర్నలిస్టులకు
ఇదే మా ఆహ్వానం..
జిల్లాల స్టాఫర్లు
నియోజకవర్గ ఆర్సీ ఇన్‌చార్జిలు
మండలాల వారీగా రిపోర్టర్లు
ఆసక్తి, అర్హత ఉన్న వారు ఈ నంబర్లలో సంప్రదించగలరు..
99491 93555
90003 37676
VOICE FOR A BETTER SOCIETY

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
www.mudranews.in
@mudranews
mudratv
బుధవారం 23.09.2026



నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్నాడు 'దాశరథి'.. నైజాం పాలనలో 'బండెనక బండి కట్టి'.. పాటలతో ఉద్యమాన్ని రగిలించిన నేల ఇదీ.. తెలంగాణ రక్తంలోనే కవిత్వం ఉంది.. కవులు, కళాకారులకు ఈ నేల పుట్టినిల్లు.. అందుకే మీలోని రచయితను మేల్కొలపండి.. కవితలు, వ్యాసాలు, ఏవైనా సరే.. మేం ప్రచురిస్తాం.. మన 'ముద్ర'లో ఎడిటోరియల్ గా మీ భావాలను వ్యక్తీకరించండి..

మీ రచనలు పంపాల్సిన వాట్సాప్ నం.: +91 98496 23744
అలాగే ఈ-మెయిల్ కూడా చేయొచ్చు: mudradaily@gmail.com




# క్యూట్ రీల్స్ వెనుక

**షేరెంటింగ్ తెస్తున్న ముప్పు**

## పిల్లల ప్రతి ముద్దు క్షణం సోషల్ మీడియా కంటెంట్ కావాల్సిన అవసరం ఉందా?

# నలిగిపోతున్న బాల్యం



డాక్టర్ ఎస్ రాజారామ్
7799910222

చిన్న పిల్లలు ముద్దుముద్దుగా డాన్స్ చేస్తుంటే చూడటానికి ఎంతో ఆనందంగా ఉంటుంది. వారు పాట పాడినా, అల్లరి చేసినా, కొత్తగా ఏదైనా నేర్చుకున్నా తల్లిదండ్రులు దాన్ని వీడియోగా రికార్డు చేసుకోవడం సహజమే. అవి కుటుంబానికి మధురమైన జ్ఞాపకాలు. కానీ ఆ జ్ఞాపకాలను ప్రతి ఒక్కరితో సోషల్ మీడియాలో పంచుకోవడం ఆలోచించాల్సిన విషయం.

ఇటీవలి కాలంలో పిల్లల ఫొటోలు, వీడియోలు, వ్యక్తిగత విషయాలను తల్లిదండ్రులే సామాజిక మాధ్యమాల్లో నిరంతరం పంచుకునే అలవాటు పెరిగింది. దీనినే 'షేరెంటింగ్' (Sharenting) అంటారు. తల్లిదండ్రుల ఉద్దేశం సాధారణంగా ప్రేమ, గర్వం, ఆనందం, పిల్లల ప్రతిభను ప్రోత్సహించడమే. కానీ మంచి ఉద్దేశంతో చేసిన ప్రతి పని పిల్లల భద్రతకు, గోప్యతకు అనుకూలంగా ఉంటుందని మాత్రం చెప్పలేం. ముఖ్యంగా చిన్నారుల విషయంలో–ప్రత్యేకంగా ఆడపిల్లల విషయంలో–ఈ అంశాన్ని మరింత జాగ్రత్తగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

**క్యూట్ రీల్ వెనుక కనిపించని ప్రపంచం**

ఒక మూడేళ్ల, ఐదేళ్ల లేదా ఎనిమిదేళ్ల చిన్నారి ట్రెండింగ్ పాటకు డాన్స్ చేస్తే తల్లిదండ్రులకు అది ఎంతో ముద్దుగా అనిపిస్తుంది. బంధువులు ఆమెను ప్రశంసిస్తారు. "ఎంత క్యూట్‌గా ఉంది!", "ఫ్యూచర్ స్టార్!" అంటూ కామెంట్లు వస్తాయి. కానీ ఇంటర్నెట్‌లో ఉన్న ప్రతి కన్ను ఆ చిన్నారిని అదే అమాయక దృష్టితో చూడదు. ఇంట్లో కుటుంబ సభ్యులకు జ్ఞాపకంగా కనిపించే వీడియో, తెలియని వ్యక్తికి పూర్తిగా భిన్నమైన అర్థంతో కనిపించే అవకాశం ఉంది. ఒకసారి వీడియో పబ్లిక్‌గా పోస్ట్ చేసిన తర్వాత దాన్ని ఎవరు చూస్తారు? ఎవరు కాపీ చేసుకుంటారు? ఎక్కడికి పంపిస్తారు? ఎలా ఉపయోగిస్తారు? అన్నది తల్లిదండ్రుల నియంత్రణలో ఉండదు. అందుకే తల్లిదండ్రులు తమను తాము ఒక ప్రశ్న అడగాలి: "ఈ వీడియోను ప్రపంచంతో పంచుకోవాల్సిన అవసరం నిజంగా ఉందా?"

### ఆడపిల్లల విషయంలో మరింత జాగ్రత్త ఎందుకు?

పిల్లలందరికీ డిజిటల్ గోప్యత అవసరమే. అయితే ఆడపిల్లల ఫొటోలు, వీడియోలు పంచేటప్పుడు వారి దుస్తులు, శరీర భంగిమలు, నృత్య ప్రదర్శన, కెమెరా కోణాలు వంటి అంశాలను మరింత జాగ్రత్తగా పరిశీలించాలి. పిల్ల వయసుకు సరిపోని పాటలు, భంగిమలు, మేకప్ లేదా పెద్దలను అనుకరించే ప్రదర్శనలను కేవలం 'ట్రెండ్' పేరుతో ప్రోత్సహించడం మంచిది కాదు. ఇక్కడ ఉద్దేశం డాన్స్‌ను తప్పుపట్టడం కాదు. పిల్లల వయస్సుకు తగిన బాల్యాన్ని కాపాడటం. చిన్నారి ప్రతిభను ప్రోత్సహించాలి. కానీ ఆమె వయస్సుకు మించిన ప్రదర్శనను ప్రోత్సహించకూడదు.

**బాల్యం ప్రదర్శన కాదు**

పిల్లలు డాన్స్ చేయడం తప్పు కాదు. పాట పాడటం, నటించడం, ఫొటోలు దిగడం, కెమెరా ముందు ఆనందంగా ఉండటం కూడా తప్పు కాదు. సమస్య అక్కడ మొదలవుతుంది–పిల్లల సహజమైన ఆటను నిరంతరం ప్రదర్శనగా మార్చినప్పుడు. ఇంట్లో ఒక చిన్నారి పాటకు డాన్స్ చేస్తే అది ఆట. అక్కడ ఆమె స్వేచ్ఛగా ఉంటుంది. తప్పులు చేయవచ్చు. మళ్లీ ప్రయత్నించవచ్చు. ఎవరు చూస్తున్నారనే ఆలోచన ఉండదు. కానీ కెమెరా ముందు నిలబెట్టి 'ఇటు చూడు', 'మళ్లీ చేయి', 'స్మైల్ ఇవ్వు', 'ఈ స్టెప్ బాగా చేయి', 'ఈ డ్రెస్‌లో రీల్ బాగుంటుంది' అంటూ పదే పదే చేయిస్తే, ఆ ఆనందం క్రమంగా ప్రదర్శనగా మారవచ్చు.

**'నేను ఎలా ఉన్నాను?' నుంచి 'నేను ఎలా కనిపిస్తున్నాను?' వరకు**

బాల్యంలో పిల్లలు తమను తాము సహజంగా అనుభవిస్తారు. పరుగెత్తుతారు, ఆడుకుంటారు, పడిపోతారు, నవ్వుతారు, మళ్లీ లేస్తారు. కానీ నిరంతరం కెమెరా ముందు ఉండే అలవాటు పెరిగితే, 'నేను ఎలా కనిపిస్తున్నాను?' అనే ప్రశ్నకు అధిక ప్రాధాన్యం ఏర్పడే అవకాశం ఉంది.

నా దుస్తులు ఎలా ఉన్నాయి?
నా ముఖం ఎలా కనిపిస్తోంది?
నా డాన్స్‌కు ఎన్ని లైక్స్ వచ్చాయి?
ఇతరులు నన్ను ఎలా చూస్తున్నారు?

ఇలాంటి ఆలోచనలు వయసుకు ముందే పెరగడం సహజమైన బాల్య అనుభవాన్ని ప్రభావితం చేయవచ్చు. అందుకే పిల్లల ఆత్మవిశ్వాసం లైక్స్, కామెంట్, ఫాలోవర్లపై కాకుండా ప్రతిభ, కృషి, వ్యక్తిత్వంపై నిర్మించాలి.

**డిజిటల్ ఫుట్‌ప్రింట్ చెరగని ముద్ర కావచ్చు**

పిల్ల చిన్నప్పుడు చేసిన ఒక వీడియోను తల్లిదండ్రులు సరదాగా పోస్ట్ చేయవచ్చు. కానీ అదే పిల్ల పెద్దయ్యాక ఆ వీడియో తనకు ఇబ్బందికరంగా అనిపించవచ్చు.

అప్పుడు ఆమె ఒక ప్రశ్న అడగవచ్చు
"నేను చిన్నప్పుడు చేసిన విషయాన్ని నా అనుమతి లేకుండా ఎందుకు ప్రపంచానికి చూపించారు?'

పిల్లలకు చిన్న వయసులో డిజిటల్ ప్రపంచం గురించి పూర్తి అవగాహన ఉండదు. వారి తరఫున నిర్ణయాలు తీసుకునేది తల్లిదండ్రులే. అందుకే ఆ నిర్ణయం తీసుకునేటప్పుడు పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోవాలి. ఒకసారి ఫొటో లేదా వీడియో ఇంటర్నెట్‌లోకి వెళ్లిన తర్వాత దాన్ని పూర్తిగా వెనక్కి తీసుకురావడం ఎల్లప్పుడూ సాధ్యం కాదు. ఎవరైనా సేవ్ చేసి ఉండవచ్చు. స్క్రీన్‌షాట్ తీసి ఉండవచ్చు. మరోచోట పంచి ఉండవచ్చు. అందుకే 'తర్వాత డిలీట్ చేస్తాం' కంటే 'ఇప్పుడు పోస్ట్ చేయాల్సిన అవసరం ఉందా?' అనే ప్రశ్న ముఖ్యమైనది.

**పిల్లల భద్రత కూడా మన బాధ్యతే**

ఒక చిన్నారి ఫొటోతో పాటు ఆమె పేరు, పాఠశాల, యూనిఫాం, ఇంటి పరిసరాలు, రోజూ వెళ్లే ప్రదేశాలు వంటి వివరాలు కూడా తెలియకుండానే బయటకు వెళ్లవచ్చు. ఒక్కో సమాచారం విడిగా చూస్తే ప్రమాదకరంగా అనిపించకపోవచ్చు. కానీ వాటన్నింటినీ కలిపితే ఒక అపరిచితుడికి పిల్లల గురించి అవసరానికి మించిన సమాచారం లభించవచ్చు. అందువల్ల పిల్లల ఫొటోలు, వీడియోలు పంచుకునేటప్పుడు తల్లిదండ్రులు గోప్యత, భద్రత, భవిష్యత్ ప్రభావం అనే మూడు విషయాలను తప్పక ఆలోచించాలి.

సమ్మతి అంటే "అమ్మ చెప్పింది కాబట్టి చేశాను" కాదు. చిన్న పిల్లవాడు తల్లిదండ్రులు చెప్పినందుకు కెమెరా ముందు నిలబడవచ్చు. "అమ్మ చెప్పింది కాబట్టి చేశాను" అనడం విధేయత కావచ్చు; కానీ అది పూర్తిస్థాయి అవగాహనతో ఇచ్చిన సమ్మతి కాదు. పిల్లలు పెరుగుతున్న కొద్దీ వారి అభిప్రాయాన్ని గౌరవించడం అవసరం.

'ఈ ఫొటో పెట్టొచ్చా?'
'ఈ వీడియోను పంచుకోవచ్చా?'
"నీకు ఫొటో తీయించుకోవడం ఇష్టమేనా?"

అని అడగడం ద్వారా పిల్లలకు వ్యక్తిగత హద్దులు, గోప్యత, తమ శరీరం, తమ సమాచారంపై హక్కు వంటి విలువలను చిన్నప్పటి నుంచే నేర్పవచ్చు.

**పిల్లల ప్రతిభకు లైక్స్ కొలమానం కాదు**

తల్లిదండ్రుల ఉద్దేశం మంచిదే.. కానీ ఫలితాన్ని కూడా ఆలోచించాలి. చాలా మంది తల్లిదండ్రులు పిల్లలను సోషల్ మీడియాలో చూపించేది ప్రేమతోనే. తమ పిల్ల ప్రతిభను చూసి గర్వపడటం సహజం. బంధువులతో ఆనందాన్ని పంచుకోవాలనుకోవడం కూడా సహజమే. అయితే మంచి ఉద్దేశంతో చేసిన పని పిల్లలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో కూడా ఆలోచించాలి.

**తల్లిదండ్రులు తమను తాము ఒక ప్రశ్న అడగాలి**

"నేను ఈ వీడియోను నా బిడ్డ ఆనందం కోసం పంచుతున్నానా? లేక నా ఆనందం, నా గుర్తింపు, నా సోషల్ మీడియా స్పందన కోసం పంచుతున్నానా?" సమాధానం రెండో వైపు ఉంటే, ఆ వీడియోను ఫోన్ గ్యాలరీలోనే ఉంచడం బహుశా మంచి నిర్ణయం కావచ్చు.

**పోస్ట్ చేసే ముందు రెండు ప్రశ్నలు**

ప్రతి తల్లిదండ్రి ఏదైనా ఫొటో లేదా వీడియోను సోషల్ మీడియాలో పెట్టే ముందు రెండు ప్రశ్నలు వేసుకోవాలి.

**మొదటిది:**
"నా బిడ్డ పదహారేళ్ల వయసులో తన సహచరుల ముందు ఈ వీడియోను చూసినప్పుడు ఎలా అనుభూతి చెందుతాడు?"

**రెండోది:**
"ఈ వీడియోను నేను నా బిడ్డ సంతోషం కోసం పోస్ట్ చేస్తున్నానా? లేక నా ప్రొఫైల్‌కు వచ్చే లైక్స్, కామెంట్లు, గుర్తింపు కోసం పోస్ట్ చేస్తున్నానా?"

ఈ రెండు ప్రశ్నలకు మనస్ఫూర్తిగా సమాధానం చెప్పిన తర్వాతే "పోస్ట్" బటన్ నొక్కితే మంచిది.

**బాల్యం ఒక జ్ఞాపకం.. కంటెంట్ కాదు**

బాల్యం ఒక్కసారి మాత్రమే వస్తుంది. అది తిరిగి రాదు. పిల్లలు పరుగెత్తాలి. ఆడుకోవాలి. మట్టిలో ఆడాలి. తప్పులు చేయాలి. నవ్వాలి. అల్లరి చేయాలి. తమకు నచ్చిన కళను ఆస్వాదించాలి. ఎవరి లైక్స్ కోసం కాకుండా తమ ఆనందం కోసం డాన్స్ చేయాలి. ఆ జ్ఞాపకాలను భద్రపరచడం తల్లిదండ్రుల హక్కు. కానీ వాటిని ప్రపంచానికి ప్రదర్శించడం మాత్రం తప్పనిసరి కాదు. పిల్లల బాల్యం మన సోషల్ మీడియా ప్రొఫైల్‌ను అందంగా చూపించడానికి ఉపయోగించే కంటెంట్ కాదు. అది వారి స్వంత జీవితం.

లైక్స్ వస్తాయి.. పోతాయి.
ఫాలోవర్లు పెరుగుతారు.. తగ్గుతారు
రీల్స్ వైరల్ అవుతాయి.. మరచిపోతాయి.
కానీ కోల్పోయిన బాల్యం తిరిగి రాదు.
అందుకే పిల్లలను కెమెరా ముందు నిలబెట్టే ముందు ఒక్కసారి ఆలోచిద్దాం——
"ఈ వీడియోకు ఎన్ని లైక్స్ వస్తాయి?" అని కాదు...
"నా బిడ్డ పెద్దయ్యాక ఈ వీడియోను చూసినప్పుడు ఏమనుకుంటాడు?" అని.
పిల్లల ప్రతిభను ప్రోత్సహిద్దాం.
వారి ఆనందాన్ని కాపాడుదాం.
వారి గోప్యతను గౌరవిద్దాం.
వారి భద్రతకు ప్రాధాన్యత ఇద్దాం.
బాల్యాన్ని పంచుకోవచ్చు..
కానీ బాల్యాన్ని బహిరంగ ప్రదర్శనగా మార్చకూడదు.
లైక్స్ కంటే పిల్లల భద్రత ముఖ్యం.
వైరల్ కంటే వారి గోప్యత ముఖ్యం.
ప్రదర్శన కంటే వారి బాల్యం ముఖ్యం.

### పిల్లల ప్రతిభను ఆపకండి..

ప్రదర్శనకు పరిమితి పెట్టండి పిల్లలు డాన్స్ చేయకూడదని, ఫొటోలు తీయకూడదని, సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉండాలని చెప్పడం పరిష్కారం కాదు. పిల్లల కళను ప్రోత్సహించాలి. డాన్స్ నేర్పించాలి. సంగీతం, క్రీడలు, సృజనాత్మకతకు అవకాశాలు ఇవ్వాలి. కానీ ప్రతి ప్రతిభ ను వైరల్ చేయాల్సిన అవసరం లేదు. కొన్ని విజయాలు కుటుంబంలోనే ఉండవచ్చు. కొన్ని జ్ఞాపకాలు తల్లిదండ్రుల ఫోన్‌లోనే ఉండవచ్చు. ప్రతి ఆనందానికి ప్రేక్షకులు అవసరం లేదు.

### పిల్ల 'వద్దు' అంటే ఆపడం కూడా తల్లిదండ్రుల బాధ్యతే

**సోషల్ మీడియాలో లైక్స్, షేర్స్, కామెంట్లు ఒక రకమైన గుర్తింపుగా మారాయి. ఒక వీడియోకు వేల సంఖ్యలో వీక్షణలు వస్తే తల్లిదండ్రులు ఆనందిస్తారు. అదే సమయంలో మరో వీడియోకు తక్కువ స్పందన వస్తే నిరాశ కలగవచ్చు. "ఈసారి ఎందుకు తక్కువ లైక్స్ వచ్చాయి?" "మరోసారి ఇంకా బాగా చేయాలి." "ఈ పాటకు ఎక్కువ వ్యూస్ వస్తాయి." అంటూ పదేపదే చెప్పడం వల్ల పిల్లలు తమ ఆనందాన్ని కాకుండా ఇతరుల స్పందనను తమ విలువకు కొలమానంగా భావించే ప్రమాదం ఉంది.**

# క్రికెట్‌తోనే భారత్‌కు తొలి స్వర్ణం

ఆసియా క్రీడల్లో భారత్‌కు తొలి స్వర్ణ పతకం లభించింది. మహిళల క్రికెట్ ఫైనల్‌లో హర్మన్ ప్రీత్ సేన అద్భుత విజయంతో పసిడిని సొంతం చేసు కుంది. తుది పోరులో శ్రీలంకపై 147 పరుగుల తేడాతో టీమ్ఇండియా గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 216/3 స్కోరు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో శ్రీలంక 69 రన్స్‌కే ఆలౌటైంది. దీంతో శ్రీలంక రజతంతో సరిపెట్టుకుంది. అంతకుముందు జరిగిన కాంస్య పోరులో బంగ్లాదేశ్‌పై పాకిస్థాన్ విజయం సాధించింది.

**బౌలర్ల దెబ్బకు..**

భారత్ నిర్దేశించిన (IND w vs SL w) భారీ లక్ష్య ఛేదనకు దిగిన శ్రీలంకకు ఏదీ కలిసిరాలేదు. టీమ్ఇండియా బౌలర్ల దెబ్బకు బెంబేలెత్తిపోయారు. ఓ వైపు ఆ జట్టు సారథి చమరి ఆటపట్టు (29) ఒంటరి పోరాటం చేసింది. ఆమెనే శ్రీలంక తరఫున టాప్ స్కోరర్. దీప్తి శర్మ (3/6), షఫాలీ వర్మ (2/3) శ్రీ చరణి (2/13), శ్రేయాంక పాటిల్ (2/9) దెబ్బకు శ్రీలంక ఏ దశలోనూ పోటీలో లేదు. ఇమేషా దులాని (3), హాసిని (0), కవిష దిల్హారి (11), హర్షిత (0), కౌషని (14), హన్సిమ (1), సుగంధిక (3) పరుగులు చేశారు.

**బ్యాటింగ్‌లో మెరుపులు**

శ్రీలంకపై ఇప్పటికే ఆసియా కప్‌లో గెలిచి ఊపుమీదున్న టీమ్ఇండియా.. ఈ ఫైనల్స్ లోనూ అదే జోరు చూపించింది. టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ ప్రత్యర్థి ముందు భారీ లక్ష్యం ఉంచింది. షఫాలీ వర్మ (48: 29 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సులు)తో కలిసి ఓపెనర్ స్మృతి మంధాన (79: 45 బంతుల్లో 5 ఫోర్లు, 7 సిక్సులు) తొలి వికెట్ కు 99 పరుగులు జోడించింది. ఈ క్రమం లో ఒకే క్యాలెండర్




ఇయర్‌లో అత్యధిక టీ20 పరుగులు చేసిన బ్యాటర్‌గా మంధాన ఘనత సాధించింది. షఫాలీ హాఫ్ సెంచరీ ముంగిట ఔటైంది. అయితే, ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (19)తో మంధాన ఇన్నింగ్స్‌ను నడిపించింది. స్వల్ప వ్యవధిలో వీరిద్దరూ పెవిలియన్‌కు చేరినా.. రిచా ఘోష్ (49★: 22 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సులు) మాత్రం ఎదురు దాడి చేసింది. ఓవైపు భారతి (7★)ను నాన్‌స్ట్రైకింగ్‌కు పరి మితం చేసిన రిచా.. ఆఖరి మూడు ఓవర్లలో భారత్‌కు 50 పరుగులను అందించింది. శ్రీలంక బౌలర్లలో సుగంధిక, కవిష, ప్రబోద తలో వికెట్ తీశారు.

# ఆరోగ్యం మెరుగుపరుచుకోండిలా

1. సమతుల్యమైన ఆహారం తీసుకోండి. కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, పప్పులు, సంపూర్ణ ధాన్యాలకు ప్రాధాన్యత ఇవ్వండి.
2. ఉప్పు, చక్కెర, నూనె పరిమితంగా ఉపయోగించండి.
3. ప్యాకెట్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్, శీతల పానీయాలు వీలైనంత వరకు తగ్గించండి.
4. అతి తినకండి. ఆకలి, శరీర అవసరాన్ని గమనిస్తూ తగిన పరిమాణంలో భోజనం చేయండి.
5. తగినంత నీరు తాగండి. అయితే మూత్రపిండాలు లేదా గుండె సమస్యలు ఉన్నవారు వైద్యుల సూచనను పాటించాలి.
6. ప్రతిరోజూ శారీరక చలనం ఉండేలా చూసుకోండి. నడక, యోగా లేదా వయస్సుకు తగిన వ్యాయామం చేయండి.
7. ఎక్కువసేపు ఒకే చోట కూర్చోకండి. మధ్య మధ్యలో లేచి కొద్దిసేపు నడవండి.
8. రోజువారీ నడకను అలవాటుగా చేసుకోండి. మీ శారీరక సామర్థ్యానికి అనుగుణంగా నడవండి.
9. రోజుకు తగినంత నిద్ర పొందండి. ప్రతిరోజూ దాదాపు ఒకే సమయానికి నిద్రపోవడం, లేవడం మంచిది.
10. పడుకునే ముందు మొబైల్ వినియోగాన్ని తగ్గించండి.
11. పొగతాగడం పూర్తిగా మానేయండి.
12. మద్యపానం ఉంటే తగ్గించడం లేదా మానేయడం గురించి వైద్య నిపుణుల సలహా తీసుకోండి.
13. బరువును ఆరోగ్యకరమైన స్థాయిలో ఉంచుకోవడానికి ఆహారం, వ్యాయామంపై శ్రద్ధ పెట్టండి.
14. బీపీని క్రమం తప్పకుండా పరీక్షించుకోండి, ముఖ్యంగా బీపీ సమస్య ఉన్నవారు.
15. రక్తంలో చక్కెరను వైద్యుల సూచన ప్రకారం పరీక్షించుకోండి.
16. డయాబెటిస్ లేదా బీపీ మందులను వైద్యుల సలహా లేకుండా ఆపకండి లేదా మోతాదు మార్చకండి.
17. కొలెస్ట్రాల్ వంటి ముఖ్యమైన ఆరోగ్య సూచికలను అవసరానికి అనుగుణంగా పరీక్షించుకోండి.
18. అవసరమైన ఆరోగ్య పరీక్షలను వాయిదా వేయకండి. వయస్సు, కుటుంబ చరిత్ర, ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా పరీక్షలు చేయించుకోండి.
19. దంతాలు, కళ్ల ఆరోగ్యంపై కూడా క్రమం తప్పకుండా శ్రద్ధ పెట్టండి.
20. మానసిక ప్రశాంతతకు సమయం కేటాయించండి. ధ్యానం, ప్రార్థన, పుస్తక పఠనం, సంగీతం వంటి ప్రశాంతమైన కార్యకలాపాలు చేయవచ్చు.
21. అనవసరమైన ఆందోళన, కోపం, ఒత్తిడిని తగ్గించడానికి ప్రయత్నించండి.
22. కుటుంబ సభ్యులు, స్నేహితులతో మంచి సంబంధాలు కొనసాగించండి. సామాజిక అనుబంధం కూడా జీవితంలో ముఖ్యమే.
23. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించండి. చేతులను సబ్బుతో సరిగ్గా కడుక్కోవడం అలవాటు చేసుకోండి.
24. ఆరోగ్యంపై సోషల్ మీడియాలో వచ్చే ప్రతి సమాచారాన్ని నమ్మకండి. నమ్మదగిన వైద్య వనరులను మాత్రమే ఆధారంగా చేసుకోండి.

"ఆరోగ్యం ఒక్కరోజులో సంపాదించేది కాదు; ప్రతిరోజూ మనం చేసే మంచి అలవాట్లతో నిర్మించుకునేది. మంచి ఆహారం + క్రమమైన శారీరక చలనం + మంచి నిద్ర + ప్రశాంతమైన మనసు + అవసరమైన వైద్యపరీక్షలు = ఆరోగ్యకరమైన జీవితం."

## క్రూసిఫెరస్ కూరగాయలు తినండి

బ్రోకలీ, క్యాబేజీ, కాలీఫ్లవర్, ముల్లంగి వంటి కూరగాయలను ఆహారంలో చేర్చుకోవడం పోషకాలు అందించడంలో సహాయపడుతుంది.



# డ్రగ్స్ నియంత్రణలో తెలంగాణకు జాతీయ గుర్తింపు

**కేంద్రం నిర్దేశించిన ఏడు అంశాల్లో 80 శాతానికి పైగా మార్కులు**
**ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్యకు జాతీయ స్థాయి పురస్కారం**



**ముద్ర, హైదరాబాద్:** మాదకద్రవ్యాల నియంత్రణలో తెలంగాణ పోలీస్ శాఖకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. తెలంగాణ ఈగల్ ఫోర్స్ పనితీరును కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ఏడు అంశాల ఆధారంగా అంచనా వేయగా 80 శాతానికి పైగా మార్కులు సాధించింది. దీంతో జాతీయ స్థాయిలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్‌గా తెలంగాణకు గుర్తింపు లభించింది. ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.న్యూఢిల్లీలో సెప్టెంబర్ 22, 23 తేదీల్లో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఆధ్వర్యంలో జరుగుతున్న మూడో జాతీయ స్థాయి యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ అధిపతుల సమావేశంలో ఈ పురస్కారం అందించారు. దేశవ్యాప్తంగా మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు వ్యూహాలు, రాష్ట్రాల మధ్య సమన్వయం, దర్యాప్తు సామర్థ్యం, నార్కోటిక్స్ నియంత్రణ వ్యవస్థ బలోపేతంపై ఈ సమావేశంలో చర్చిస్తున్నారు.ఏడు అంశాల్లో ప్రతిభకేంద్రం నిర్దేశించిన ఇంటెలిజెన్స్ ఆపరేషన్స్, సింథటిక్ డ్రగ్స్ నియంత్రణ, ప్రాసిక్యూషన్, డిమాండ్–హార్మ్ రిడక్షన్, కోఆర్డినేషన్–కెపాసిటీ బిల్డింగ్, రిసెర్చ్–అనాలిసిస్, అడ్మినిస్ట్రేషన్–లాజిస్టిక్స్ అంశాల్లో తెలంగాణ ఈగల్ ఫోర్స్ 80 శాతానికి పైగా మార్కులు సాధించింది.ప్రాసిక్యూషన్‌ను బలోపేతం చేసేందుకు లీగల్ సెర్చ్, జ్యుడీషియల్ అనాలిసిస్, సాక్షుల రక్షణ, ప్రాసిక్యూషన్ సపోర్ట్ వంటి అంశాలపై ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.జిల్లాల వారీగా పర్యవేక్షణడ్రగ్స్ నియంత్రణకు ప్రాధాన్యం ఇస్తూ డీజీపీ సీవీ ఆనంద్ ఈగల్ ఫోర్స్ అధికారులతో సమీక్షలు నిర్వహించారు. జిల్లాల పర్యటనల్లో ఎస్పీలు, యూనిట్ అధికారులకు మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఇంటెలిజెన్స్ సేకరణ, కేసుల దర్యాప్తు, నిందితులపై చర్యలు, ప్రాసిక్యూషన్ తదితర అంశాల్లో క్షేత్రస్థాయి సమన్వయాన్ని పెంచినట్లు తెలిపారు.మాదకద్రవ్యాల బారినుంచి భవిష్యత్ తరాలను కాపాడటమే లక్ష్యమని డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. కేంద్రం నిర్దేశించిన ప్రమాణాల్లో తెలంగాణ మంచి పనితీరు కనబరచడానికి కృషి చేసిన ఈగల్ ఫోర్స్ అధికారులు, సిబ్బందితో పాటు జిల్లా పోలీసు యూనిట్లను ఆయన అభినందించారు.తెలంగాణ ఈగల్ ఫోర్స్ రాష్ట్ర పోలీస్ శాఖలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేకంగా పనిచేస్తున్న యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్‌గా ఉంది.ఇటీవల కూడా ఈగల్ ఫోర్స్ మాదకద్రవ్యాల కేసుల్లో అంతర్రాష్ట్ర సమన్వయంతో చర్యలు చేపట్టింది. రాజస్థాన్ ఏఎన్‌టీఎఫ్‌తో కలిసి తెలంగాణ కేసుల్లో నిందితులుగా ఉన్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని రాష్ట్రానికి తీసుకువచ్చింది.

# చిన్నారుల మృతి విషయంలో మంత్రి నిర్లక్ష్యమే బాధించింది

**తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత**



**ముద్ర, హైదరాబాద్:** ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో ఎస్ఎన్‌సీయూ వార్డులో జరిగిన అగ్ని ప్రమాదంలో ముగ్గురు చిన్నారులు మృతి చెందిన ఘటనపై తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్లు, సిబ్బంది నిర్లక్ష్యం కంటే ఆరోగ్యశాఖ మంత్రి వ్యవహరించిన తీరు మరింత బాధ కలిగించిందని ఆమె విమర్శించారు.రిమ్స్‌లో ఏసీ యూనిట్ నుంచి ప్రమాదం జరిగి వార్డులో దట్టమైన పొగ అలుముకోగా, తల్లిదండ్రులు, సిబ్బంది చిన్నారులను రక్షించేందుకు తీవ్రంగా శ్రమించారని కవిత అన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఏసీ యూనిట్‌లో షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు అధికారులు చెబుతున్నారు. ఘటనపై విచారణకు ఆదేశించినట్లు ప్రభుత్వం తెలిపింది.ముగ్గురు చిన్నారులు మృతి చెందినా బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి కనీస ఆర్థిక సాయం అందకపోవడం బాధాకరమని కవిత అన్నారు. మృతుల్లో ఇద్దరు మైనార్టీ కుటుంబాలకు, ఒకరు ఆదివాసీ కుటుంబానికి చెందినవారని పేర్కొన్నారు. కనీసం అంత్యక్రియల నిర్వహణకు కూడా ప్రభుత్వం సాయం చేయలేదని ఆరోపించారు.హెల్త్ మినిస్టర్ ఘటనాస్థలికి వెళ్లి సుమారు అరగంట మాత్రమే ఉండి, బాధిత కుటుంబాలకు ఎలాంటి సాయం ప్రకటించలేదని కవిత విమర్శించారు. ఘటనపై సమగ్ర సమీక్ష నిర్వహించకుండా ఫొటోలు దిగేందుకే వచ్చినట్లు కనిపించిందని ఆరోపించారు.రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో భద్రత, మౌలిక వసతులు, వైద్య పరికరాల పరిస్థితిపై ముఖ్యమంత్రి సమగ్ర ఆడిట్ నిర్వహించాలని ఆమె డిమాండ్ చేశారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో సీలింగ్ కూలిన ఘటనతో పాటు ఇతర ఆసుపత్రుల్లోనూ భద్రతా లోపాలపై దృష్టి పెట్టాలని కోరారు.తమ పార్టీ తరపున మృతిచెందిన చిన్నారుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని కవిత ప్రకటించారు. బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు బుధవారం ఆదిలాబాద్ వెళ్లనున్నట్లు తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో భద్రతా ప్రమాణాలు మెరుగుపరచడం తమ ప్రాధాన్యాల్లో ఒకటని, ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుంటున్నామని కవిత పేర్కొన్నారు.

# ఎంపిక పూర్తయింది.. నియామక పత్రాలు ఆలస్యం చేయొద్దు

**–గద్వాల్ విజయలక్ష్మి**



**ముద్ర, హైదరాబాద్:** ఆర్టీసీ ట్రాఫిక్ సూపర్‌వైజర్ ట్రైనీ (టీఎస్‌టీ), మెకానికల్ సూపర్‌వైజర్ ట్రైనీ (ఎంఎస్‌టీ) పోస్టులకు ఎంపికైన 186 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు త్వరగా అందేలా ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా మండలి వైస్ చైర్‌పర్సన్, సీఎం ప్రజావాణి రాష్ట్రస్థాయి ఇన్‌చార్జి గద్వాల్ విజయలక్ష్మి సూచించారు.మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో నిర్వహించిన 257వ సీఎం ప్రజావాణి కార్యక్రమానికి ఎంపికైన అభ్యర్థులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యను ఆమె దృష్టికి తీసుకు వచ్చారు. ఎంపిక ప్రక్రియ పూర్తై మే నెలలోనే ఫలితాలు ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు నియామక ఉత్తర్వులు అందలేదని వారు తెలిపారు. ఉద్యోగం వస్తుందన్న నమ్మకంతో కొందరు ఇతర ప్రైవేట్ ఉద్యోగ అవకాశాలను సైతం వదులుకున్నామని, ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వివరించారు.అభ్యర్థుల విజ్ఞప్తిపై స్పందించిన గద్వాల్ విజయలక్ష్మి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్ శ్రీనివాస్ రావుతో ఫోన్‌లో మాట్లాడి నియామక ప్రక్రియపై చర్చించారు. ఎంపికైన అభ్యర్థులు మరింతకాలం వేచి ఉండకుండా మిగిలిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి వారం రోజుల్లో నియామక పత్రాలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.నోటిఫికేషన్ నం. 369/Rectt/Rect.2/2025 ప్రకారం చేపట్టిన టీఎస్‌టీ, ఎంఎస్‌టీ నియామక ప్రక్రియను పరిపాలనా పరంగా సాధ్యమైన మేరకు ఇతర కేడర్ల అంశాలతో ముడిపెట్టకుండా విడిగా పూర్తి చేయాలని ఆమె కోరారు.ఎంపికైన అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు కేవలం ఉద్యోగ పత్రాలు మాత్రమే కాదని, వారి కుటుంబాల జీవనోపాధి, ఆర్థిక భద్రతతో ముడిపడి ఉన్న అంశమని విజయలక్ష్మి పేర్కొన్నారు. సమస్యను మానవతా దృక్పథంతో, త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కోరారు.తమ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చొరవ చూపిన గద్వాల్ విజయలక్ష్మికి ఎంపికైన అభ్యర్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# మనం సైతం' నుంచి మరో బృహత్తర కార్యక్రమం

**'సపర్య' ప్రాజెక్ట్‌ను ప్రకటించిన కాదంబరి కిరణ్**



**ముద్ర, హైదరాబాద్:** ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, ఆర్థికంగా వెనుకబడిన వారికి భరోసా కల్పించడం, ఒంటరిగా ఉన్న వృద్ధులకు తోడుగా నిలవడం లక్ష్యంగా 'మనం సైతం' ఫౌండేషన్ మరో బృహత్తర సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'సపర్య – వుయ్ కేర్ ఫర్ అన్ కేర్' పేరుతో నూతన ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, నటుడు కాదంబరి కిరణ్ ప్రకటించారు.హైదరాబాద్‌లోని తెలుగు ఫిలిం ఛాంబర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత 13 ఏళ్లుగా 'మనం సైతం' ద్వారా ఆపదలో ఉన్నవారికి, అవసరార్థులకు వివిధ రూపాల్లో సహాయం అందిస్తున్నామని తెలిపారు. సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలనే ఉద్దేశంతో 'సపర్య' ప్రాజెక్టును రూపొందించినట్లు చెప్పారు.అనాథాశ్రమం.. వృద్ధాశ్రమం.. 'జనతా వైద్యం''సపర్య'లో భాగంగా అనాథాశ్రమం, వృద్ధాశ్రమంతో పాటు పేదలకు అందుబాటులో ఉండే 'జనతా వైద్యం' ఆసుపత్రిని ఏర్పాటు చేయనున్నట్లు కాదంబరి కిరణ్ తెలిపారు. వైద్యం, వసతి, ఆత్మీయతను ఒకే చోట అందించేలా ప్రాజెక్టును రూపొందిస్తున్నామని చెప్పారు. పెద్ద వాటర్ పాండ్, వాకింగ్ ట్రాక్, పచ్చని వనం, గాజు తలుపులతో కూడిన గదులు వంటి సౌకర్యాలతో ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించనున్నట్లు వివరించారు.ఒంటరిగా మిగిలిన వృద్ధులకు అవసరమైన వసతి, వైద్యం, మానవీయమైన తోడ్పాటును అందించడమే 'సపర్య' ప్రధాన ఉద్దేశాల్లో ఒకటని తెలిపారు. 'ఎవరూ లేని వారికి మేమున్నాం' అనే భరోసా కల్పించేలా ప్రాజెక్టును తీర్చిదిద్దుతున్నామని చెప్పారు.సినీ కార్మికుల పిల్లలకు ఉచిత విద్యసేవా కార్యక్రమాలను విద్యా రంగానికి విస్తరిస్తున్నట్లు కాదంబరి కిరణ్ వెల్లడించారు. 'క్వాలిటీ థాట్ ఫ్యూచర్ స్కిల్స్ ఫౌండేషన్' భాగస్వామ్యంతో సినీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు ప్రత్యేక విద్యా పథకాన్ని ఈ ఏడాది నుంచి అమలు చేస్తున్నట్లు తెలిపారు.ప్రతి సంవత్సరం ఐదుగురు సినీ కార్మికుల పిల్లలకు ఉచిత హాస్టల్ వసతితో పాటు రెండేళ్లపాటు నీట్ శిక్షణ, మరో ఐదుగురు విద్యార్థులకు ఉచిత ఐఐటీ కోచింగ్ అందించనున్నట్లు చెప్పారు. సినీ పరిశ్రమకు తెరవెనుక సేవలందించే కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు.తన 40 ఏళ్ల సినీ ప్రయాణంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నానని కాదంబరి కిరణ్ గుర్తుచేసుకున్నారు. కష్టాల్లో ఉన్నవారికి తనకు సాధ్యమైనంత మేరకు సాయం చేయడంలోనే నిజమైన తృప్తి ఉందన్నారు. ''పేదవాళ్లే నా పేరెంట్స్.. పేదవాళ్లే నా కుటుంబం'' అని పేర్కొన్నారు.'సర్వీస్ ఈజ్ గాడ్' అనే నినాదంతో 'మనం సైతం' సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోందని తెలిపారు. 'సపర్య' ఒక వ్యక్తి లేదా సంస్థ కార్యక్రమంగా కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన మానవీయ ఉద్యమంగా ఎదగాలని ఆకాంక్షించారు. దాతలు, సినీ ప్రముఖులు, పరిశ్రమ పెద్దలు ప్రాజెక్టుకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## జనసేన జాయినింగ్ కమిటీలో మార్పులు

**మరింత విస్తృత బాధ్యతలతో కొత్త కమిటీ**

**ముద్ర, హైదరాబాద్:** తెలంగాణలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు వివిధ వర్గాల నుంచి పార్టీలోకి వస్తున్న నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలను సమన్వయంతో ఆహ్వానించేందుకు జాయినింగ్ కమిటీలో మార్పులు, చేర్పులు చేపట్టినట్లు జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం తెలిపింది.పార్టీలోకి రోజురోజుకూ పెరుగుతున్న చేరికలను సమర్థవంతంగా సమన్వయం చేయడం, చేరేందుకు ఆసక్తి చూపుతున్న వారి వివరాలను పరిశీలించడం, సంబంధిత నాయకత్వంతో సమన్వయం చేసుకుని చేరికల కార్యక్రమాలను నిర్వహించడం వంటి బాధ్యతలను కొత్త కమిటీ నిర్వర్తించనుంది.ఈ నేపథ్యంలో గతంలో ఉన్న కమిటీలో అవసరమైన మార్పులు, చేర్పులు చేస్తూ 10 మంది సభ్యులతో సవరించిన జాయినింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది.

**సవరించిన జనసేన జాయినింగ్ కమిటీ**

ముమ్మారెడ్డి ప్రేమ్ కుమారాక్కర్ గడల శ్రీనివాసరావుఅబ్దుల్ హనీఫ్పిరాగ్ ప్రజిత్ గౌడ్తనీష్ అల్లాడిజి. నరేష్ రెడ్డిమంథని సంపత్ కుమార్తనూజా రెడ్డిప్రేమ్ గాంధీజైసింహ పడాలఉన్నారు.

## ఓబీసీ కాలమ్‌పై మాట్లాడని పార్టీ అధినేతలు బీసీ ద్రోహులు

**జనగణనలో ఓబీసీ కాలమ్ చేర్చాలని ఎందుకు మాట్లాడరు?**
**అక్టోబర్ 8న ఢిల్లీలో ఓబీసీ కులగణనపై అఖిలపక్ష సమావేశం**
**అక్టోబర్ 4న పాలమూరు నుంచి ఢిల్లీ వరకు బీసీల పోరుబాట**

**ముద్ర, హైదరాబాద్:** దేశంలో ప్రస్తుతం జరుగుతున్న జనగణన ప్రశ్నావళిలో ఓబీసీ కాలమ్ చేర్చాలని దేశవ్యాప్తంగా బీసీలు డిమాండ్ చేస్తున్నప్పటికీ రాజకీయ పార్టీలు, వాటి అధినేతలు దీనిపై స్పందించకుండా మౌనం వహిస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బీసీల డిమాండ్లపై మాట్లాడని, పోరాడని రాజకీయ పార్టీలను, వాటికి సారథ్యం వహించే నేతలను బీసీ ద్రోహులుగా ప్రకటిస్తామని హెచ్చరించారు.హైదరాబాద్‌లోని బీసీ భవన్‌లో జరిగిన సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఈ నెల 20న హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయ ఓబీసీ సదస్సులో చర్చించి ఆమోదించిన తీర్మానాలను విడుదల చేశారు. దేశంలోని 22 రాష్ట్రాల నుంచి ఓబీసీ సంఘాల ప్రతినిధులతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బీసీ సంఘాల నేతలు, కుల సంఘాలు, ఉద్యోగ, విద్యార్థి, యువజన, మహిళా సంఘాల ప్రతినిధులు, విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు, మేధావులు సదస్సులో పాల్గొన్నారని తెలిపారు.ఓబీసీ కాలమ్ చేర్చాలనే ప్రధాన డిమాండ్‌తో 'గల్లీ నుంచి ఢిల్లీ వరకు బీసీల పోరుబాట' కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా అక్టోబర్ 4న మహబూబ్‌నగర్‌లో బీసీ కులగణన పోరుబాట సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం వివిధ జిల్లాలు, రాష్ట్రాల్లో సమావేశాలు నిర్వహించి నవంబర్‌లో పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో లక్ష మందితో 'బీసీ కులగణన గర్జన' నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఓబీసీ కాలమ్ డిమాండ్‌కు మద్దతుగా అక్టోబర్ 8న ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, సామాజికవేత్తలు, న్యాయ నిపుణులు, వివిధ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు, మేధావులు, పౌరసమాజ ప్రతినిధులను సమావేశానికి ఆహ్వానించి బీసీ ఉద్యమానికి మద్దతు కూడగట్టనున్నట్లు చెప్పారు.బీసీల ఓట్లతో రాజకీయ ప్రయోజనాలు పొందుతున్న పార్టీలు, ఓబీసీ కాలమ్ కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యతను విస్మరిస్తున్నాయని ఆయన విమర్శించారు. హైదరాబాద్‌లో జరిగిన జాతీయ సదస్సు ద్వారా బీసీల డిమాండ్‌ను కేంద్రం పునరాలోచించాలని కోరారు.ఈ సమావేశంలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, బీసీ నేతలు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, తాటికొండ విక్రమ్ గౌడ్, కనకాల శ్యాం కుర్మా, బర్ల మని మంజరి సాగర్, గూడూరు భాస్కర్, వరుణ్ కుమార్ గౌడ్, అనంతుల పవన్ సాయి గౌడ్, శేషాద్రి, అంజమ్మ, నరసమ్మ, కరుణ, వెంకటేష్, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులది

**ఎమ్మెల్యే యాదయ్య**

**ముద్ర, చేవెళ్ళ:** విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దే గురు తర భాధ్యత ఉపాధ్యాయులది అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయం లో మంగళవారం ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ల బలోపేతం లో ఉపాధ్యాయుల పాత్ర గొప్పదన్నారు. విద్యార్థుల ఉన్నత చదువులకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. సమాజానికి మార్గదర్శకులు ఉపాధ్యాయులు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల పురపాలిక చైర్ పర్సన్ దేవర మమతా వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు శైలజ, గోపాల్ రెడ్డి, అనంత్ రెడ్డి, శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రతాప్ రెడ్డి, పెంటయ్య, ఆగిరెడ్డి, ప్రభాకర్, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాధితుడికి అండగా నిలిచిన 'వడ్డేపల్లి'



**ముద్ర, కూకట్పల్లి :** బాధితుల ఆపదను అర్థం చేసుకుని, సమయానికి సహాయం అందించడమే నిజమైన నాయకత్వ లక్షణమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మరోసారి నిరూపించారు. దినబంధు కాలనీకి చెందిన నర్సింగ్‌రావు అనే ప్రైవేట్ ఉద్యోగికి కొత్త సైకిల్‌ను బహుకరించి, ఆయన జీవనోపాధికి కొండంత అండగా నిలిచారు.సంఘటన వివరాల్లోకి వెళితే..దినబంధు కాలనీలో నివాసం ఉంటున్న నర్సింగ్‌రావు ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ప్రతిరోజూ సైకిల్‌పైనే విధుల కోసం రాకపోకలు సాగించేవారు. అయితే, వారం రోజుల క్రితం ఆయనకు అత్యంత అవసరమైన ఆ సైకిల్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. తన ఉపాధికి మూలస్తంభమైన సైకిల్ పోవడంతో నర్సింగ్‌రావు తీవ్ర ఆవేదనకు గురయ్యారు.నర్సింగ్‌రావు తన మిత్రుడి సూచన మేరకు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని కలిసి తన బాధను విన్నవించుకున్నారు. బాధితుడి పరిస్థితిని చూసి చలించి పోయిన రాజేశ్వరరావు వెంటనే స్పందించి ఆయనకు కొత్త సైకిల్‌ను సమకూర్చారు. కొత్త సైకిల్ అందడంతో నర్సింగ్‌రావు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కృతజ్ఞతాభావంతో ఆయన రాజేశ్వరరావు నివాసానికి వచ్చి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "సార్.. ఇది కేవలం సైకిల్ మాత్రమే కాదు, నా జీవనాధారం. మళ్లీ నేను ధైర్యంగా పనికి వెళ్లేలా చేశారు" అంటూ భావోద్వేగానికి గురయ్యారు.అంతేకాకుండా, తనకు అందించిన ఈ సహాయానికి గుర్తుగా మొదటిసారి ఆ సైకిల్‌ను రాజేశ్వరరావు తొక్కి ప్రారంభించాలని కోరారు. ఆయన కోరికను మన్నించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు స్వయంగా సైకిల్ తొక్కి నర్సింగ్‌రావును సాగనంపారు. మానవత్వమే మహోన్నత సేవ అని, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన బాధ్యత అని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.

**సమతుల్య ఆహారంతో పాటు వైద్యుల సలహా తీసుకోండి**

ఫ్యాటీ లివర్ ఉన్నవారు ఆహార నియమాలతో పాటు వైద్యుల సూచనలు పాటించాలి. లివర్ సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదు.



## నీటి విషయంలో తెలంగాణను ముంచింది బీఆర్ఎస్ కాదా?

**- కాంగ్రెస్ మంత్రులు వాకిటి శ్రీహరి , జూపల్లి కృష్ణారావు**



**ముద్ర, హైదరాబాద్:** బీఆర్ ఎస్ నేతలు అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారని, కావాలనే రైతులను రెచ్చగొడుతున్నారని మంత్రులు వాకిటి శ్రీహరి , జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు. రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆక్షేపించారు. మంగళవారం వారు మీడియాతో మాట్లాడుతూ.. నీళ్ల కోసం కర్ణాటక ప్రభుత్వంతో చర్చిస్తున్నామని చెప్పారు. జూరాల డ్యామ్ వద్ద బీఆర్ ఎస్ చేస్తున్న హంగామా అంతా ఇంతా కాదని మంత్రి వాకిటి మండిపడ్డారు. ''ప్రస్తుతం నీరు ఎంత అందుబాటులో ఉంది? తాగునీటి అవసరాల కోసం ఎంత నీరు అవసరమో తెలుసా? రైతులకు మేలు జరగాలనే ఉద్దేశం బీఆర్ ఎస్ నేతలకు లేదు. 811 టీఎంసీల్లో 299 టీఎంసీలు సరిపోతాయని నాడు మీరు చెప్పలేదా? నీటి విషయంలో రాష్ట్రాన్ని ముంచింది ఎవరు? రాష్ట్ర రైతులపట్ల మరణశాసనం రాసింది మీరు. రైతులు, వ్యవసాయ పేటెంట్ కాంగ్రెస్ దే'' అని వాకిటి శ్రీహరి అన్నారు.

**నోటికి ఎంతొస్తే అంత మాటలా?మంత్రి జూపల్లి**

బీఆర్ ఎస్ నేతలు నోటికి ఎంతొస్తే అంత మాట్లాడుతున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు. కర్ణాటక ప్రభుత్వం కాళ్లు పట్టుకోవాలని బీఆర్ ఎస్ అంటోందన్న ఆయన.. రైతుల కోసం కాళ్లు మొక్కితే తప్పేముందని ప్రశ్నించారు. '' నీటి అంశంపై కర్ణాటక ప్రభుత్వంతో చర్చిస్తున్నాం.ఆ రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ కూడా రాశాం. రేపు నీళ్లు తీసుకురాబోతున్నామని బీఆర్ ఎస్ కు తెలుసు. అందుకే ఆ పార్టీ నేతలు ఇవాళ హడావుడి చేస్తున్నారు. రైతులను పక్కదారి పట్టించేందుకు బీఆర్ ఎస్ ప్రయత్నిస్తోంది. పాలమూరు జిల్లా గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ ఎస్ కు లేదు. అబద్ధాలను ప్రజలు నమ్ముతారని ఆ పార్టీ భ్రమల్లో ఉంది. గత ప్రభుత్వం జూరాలలో ఎందుకు పూడిక తీయలేదు. అందుకే జూరాలలో ఎంత నీరు ఉందో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఎల్ నినో పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలనే అంశంపై సలహాలు ఇవ్వండి. అంతేతప్ప.. అవసరాన్ని అవకాశంగా వాడుకోవద్దు'' అని జూపల్లి మండిపడ్డారు.

## హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం




**ముద్ర, హైదరాబాద్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం వర్షం (Rain) కురిసింది. కూకట్‌పల్లి, ఆల్వాల్, బాలానగర్, కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, కాప్రా, బోయిన్‌పల్లి, దుండిగల్, గాంధీనగర్, రామ్‌నగర్, ఆర్టీసీక్రాస్‌రోడ్స్, అంబర్‌పేట, ఎస్ఆర్‌నగర్, బోరబండ, కోఠి, లక్డీకాపూల్ తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రోడ్లపై నీరు చేరింది. షేక్‌పేట ఫ్లైఓవర్ వద్ద భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. వాహనాలు నెమ్మదిగా కదులుతుండటంతో వాహనదారులు ముందుకెళ్లలేక అవస్థలు పడుతున్నారు. భారీ వర్షం కురుస్తున్న సమయంలో అనవసర ప్రయాణాలు రద్దు చేసుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో ఇవాళ, రేపు (మంగళ, బుధవారాల్లో) భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఇవాళ 8 జిల్లాలకు అతి భారీ, 20 జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపింది. పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, ఉమ్మడి వరంగల్ జిల్లాలకు అతి భారీ వర్ష సూచన ఉన్నట్లు పేర్కొంది. ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్‌లో వర్షాల దృష్ట్యా మున్సిపల్ కమిషనర్లు, హైడ్రా, పోలీసు కమిషనర్లను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అప్రమత్తం చేశారు. సమన్వయంతో పనిచేస్తూ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ''రోడ్లు, జంక్షన్లు, కాలనీల్లో వర్షపు నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలి. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలి. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న కాలనీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. నాలాలు, డ్రైనేజీల్లో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలి. అత్యవసర పరిస్థితుల్లో స్పందించేందుకు సహాయక బృందాలను సిద్ధం చేయాలి. కంట్రోల్ రూమ్‌లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉంటూ పరిస్థితిని పర్యవేక్షించాలి'' అని సీఎం సూచించారు.

## జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో పత్తి విక్రయాలు ప్రారంభం



**ముద్ర, జమ్మికుంట:** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో సీజన్ కంటే ముందే మంగళవారం నూతన పత్తి విక్రయాలు ప్రారంభమయ్యాయి. మర్రివానిపల్లె, సిరిసేడు గ్రామానికి చెందిన ముగ్గురు రైతులు పత్తిని విక్రయానికి తీసుకువచ్చారు. బిడ్డింగ్‌లో పత్తి గరిష్ఠ ధర క్వింటాల్‌కు 7,272, కనిష్ఠ ధర రూ. 7,011 పలికింది. ఈ సందర్భంగా రైతులకు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పాలక కమిటీ ఛైర్‌పర్సన్ పి.స్వప్న, ఎరబెల్లి రాజేశ్వర్ రావు శాలువాలతో ఘనంగా సన్మానించి మిఠాయిలు పంపిణీ చేశారు. పత్తి కొనుగోళ్ల సందర్భంగా పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కార్యదర్శులు మల్లేశం, రాజా, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ కాళేశ్వర పునర్నిర్మాణం పనులు వేగవంతం చేయాలి





**ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు**

**మహాదేవపూర్, ముద్ర :** కాళేశ్వర ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.200 కోట్ల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఇప్పటికే ప్రారంభమైన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, ఎక్కడా రాజీపడరాదని స్పష్టం చేశారు. దేవుడి నిధుల వినియోగంలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.1,000 కోట్ల అంచనా వ్యయంతో గోదావరి పుష్కరాలను వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని మంత్రి తెలిపారు. కాళేశ్వరం క్షేత్రానికి ఉన్న ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని పుష్కరాల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.

అభివృద్ధి పనులకు అవసరమైన మట్టి సేకరణతో పాటు ఇతర అనుమతుల ప్రక్రియను అటవీ శాఖ అధికారులు సమన్వయంతో వేగవంతం చేయాలని కోరారు. పనుల ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇంజినీరింగ్ అధికారులు కాళేశ్వరంలోనే ఉంటూ పనులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పనుల పురోగతిని కాటారం సబ్ కలెక్టర్ గౌరవ్ శర్మ ఎప్పటికప్పుడు పరిశీలించి, అవసరమైన సమన్వయం చేయాలని సూచించారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేసి కాళేశ్వరం క్షేత్ర ప్రాశస్త్యాన్ని మరింత పెంచాలని మంత్రి శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. అంతకు ముందు ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. అంతరం ఈఓ కార్యాలయంలో వివిధ శాఖల ద్వారా చేపట్టనున్న పనులను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, ధార్మిక సలహాదారు గోవింద హరి, అటవీశాఖ అధికారి కిష్టా గౌడ్, కాటారం సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి ,

ఉపాధిహామీ పథకం రాష్ట్ర డైరెక్టర్ దండు రమేష్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజాబాబు, దేవాలయ శిల్పి స్థపతి బాలసుబ్రహ్మణ్యం, దేవాలయ చైర్మన్ మోహన్ శర్మ, కాటారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ పంతగాని తిరుమల, సింగిల్ విండో చైర్మన్ తిరుపతి రెడ్డి, దేవస్థానం డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, దేవాదాయ, ఇరిగేషన్, పంచాయతి రాజ్, విద్యుత్, ఆర్ అండ్ బి, ప్రణాళిక, ఆర్కిటెక్చర్ సూర్య నారాయణ మూర్తి, సర్పంచ్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి ఆత్మహత్యాయత్నం కలకలం

**ముద్ర, జగిత్యాల :** గొల్లపల్లి మండలం చిల్వకోడూర్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం కలకలం రేపింది. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి వచ్చిన ఉపాధ్యాయుడు నిద్ర మాత్రలు వేసుకోవడంతో స్పృహ తప్పి పడిపోయాడు. గమనించిన తోటి ఉపాధ్యాయులు జగిత్యాల ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పని ఒత్తిడి కారణంగానే ఆత్మహత్యయత్నానికి యత్నించానని తోటి ఉపాధ్యాయులతో తెలిపినట్టు సమాచారం.

## ప్రేక్షకులతో కలిసి ప్రీమియర్ షో చూస్తా.. అనుమతివ్వండి

**- సీఎంకు నాని విజ్ఞప్తి**



**ముద్ర, హైదరాబాద్ :** ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని ఓ థియేటర్‌లో తన సినిమా 'ది ప్యారడైజ్' ప్రీమియర్ షో చూసేందుకు అనుమతి ఇవ్వాలని నటుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ప్రముఖ కథానాయకుడ నాని 'ఎక్స్' వేదికగా విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని థియేటర్లలో సినిమా చూడటం ఎంతో ప్రత్యేకమైన అనుభూతి అని పేర్కొన్నారు. ''ప్రేక్షకుల కోసం తీసిన సినిమాను వారితో కలిసి ఆస్వాదించాలనేది నా కోరిక. ప్రేక్షకుల స్పందనను ప్రత్యక్షంగా చూడటం నటుడిగా నాకు తృప్తి నిస్తుంది. ప్రభుత్వం సూచించిన అన్ని నిబంధనలు, భద్రతా చర్యలను పాటిస్తాం. నా అభ్యర్థనను పరిశీలించగలరు'' అని నాని ఆ పోస్ట్‌లో కోరారు. నాని కథానాయకుడిగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ 'ది ప్యారడైజ్'. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా సెప్టెంబరు 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలంగాణలో టికెట్ ధలను పెంచుకునేందుకు చిత్ర బృందానికి అనుమతి లభించగా, ఏపీ ప్రభుత్వం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సెప్టెంబరు 23న స్పెషల్ ప్రీమియర్ వేసేందుకు కూడా ఓకే చెప్పింది.

## ఆటో బోల్తా.. ఐదుగురికి గాయాలు



**ముద్ర, కరీంనగర్ :** మానుకొండూర్ పెద్దమ్మ గుడి వద్ద మంగళవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మానకొండూర్ నుంచి కరీంనగర్ వెళుతున్న ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఐదుగురు ప్రయాణికులకు తీవ్ర గాయాలు. స్థానికులు గమనించి క్షతగాత్రులను కరీంనగర్ ప్రభుత్వం ఆస్పత్రికి తరలించారు.

## కరీంనగర్‌లో రూ. కోటిన్నరతో గణేశ్ నిమజ్జన ఏర్పాట్లు




**ముద్ర, కరీంనగర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం హిందువుల పండుగలపై చిన్నచూపు చూస్తుందని డిప్యూటీ మేయర్ సునీల్ రావు ఆరోపించారు. బుధవారం గణనాథుల నిమజ్జనాన్ని వైభవోపేతంగా నిర్వహించేందుకు బీజేపీ పాలకవర్గం సన్నద్ధమవుతున్న వేళ గణనాథుని నిమజ్జనానికి నీటిని విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంటుందని ఆయన విమర్శించారు. చింతకుంట కాల్వకు ఎస్సారెస్పీ ద్వారా నీరు అందిచాల్సి ఉండగా ఈరోజు వరకు నీటిని విడుదల చేయకపోవడంపై మండిపడ్డారు.

గణనాథుల నిమజ్జనానికి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గతంలో రూ.65 లక్షలు కేటాయించగా ఈసారి కోటిన్నర రూపాయలు వెచ్చిస్తున్నామని ఆయన తెలిపారు. చింతకుంట కాల్వకు ఎస్సారెస్పీ నీటిని వెంటనే విడుదల చేయాలని, గణనాథుల నిమజ్జనానికి సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు , కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## మనోహరాబాద్-కొత్తపల్లి రైలు మార్గం చివరి దశకు పనులు

**ముద్ర, కరీంనగర్ :** ఉమ్మడి కరీంనగర్, మెదక్ జిల్లాలను కలపడంలో కీలకమైన మనోహరాబాద్–కొత్తపల్లి రైలు మార్గం చివరి దశ పనులకు మార్గం సుగమమైంది. దక్షిణ మధ్య రైల్వే ఈ నెల 8న టెండర్ ఉత్తర్వులు జారీ చేసింది. వేములవాడ–కొత్తపల్లి మధ్య 31.78 కిలోమీటర్ల కొత్త బ్రాడ్‌గేజ్ రైల్వేలైన్‌కు రూ.748.29 కోట్లతో టెండరు ప్రకటించారు. గుత్తేదారుల నుంచి ఓపెన్ కాంపిటేటివ్ బిడ్డింగ్‌లో టెండర్లు పిలిచారు. దీనిపై అభ్యంతరాలు, సందేహాలను ఈ–మెయిల్ ద్వారా చెప్పుకొనేందుకు అక్టోబరు 6 వరకు సమయం ఉంది. టెండరు నవంబరు 18 మధ్యాహ్నం 3 గంటల్లోపు సమర్పించాలి. పనులు దక్కించుకున్న గుత్తేదారు 30 నెలల్లోగా పూర్తి చేయాలి.

## కొండాపూర్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు



ముద్ర చిగురుమామిడి : చిగురుమామిడి డలంలోనికొండాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... కొండాపూర్ గ్రామ ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఏర్పాటు చేసిన ఈ వినాయక మండపానికి రావడం చాలా సంతోషంగా ఉంది. గణపతి బప్పా ఆశీస్సులతో హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలి, పాడి పంటలు బాగా పండాలి, రైతులు సంతోషంగా ఉండాలి అని గణనాథుడిని మనస్ఫూర్తిగా కోరుకున్నానని అన్నారు. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నాం. ముఖ్యంగా యువతకు ఉపాధి, మహిళలకు స్వయం ఉపాధి, రైతులకు భరోసా కల్పిస్తున్నాం. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం. ఎల్లమ్మ చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నాం, త్వరలోనే పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం. వినాయక చవితి ఉత్సవాలు, ప్రశాంతంగా, భక్తి పారవశ్యంతో జరుపుకోవాలి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలందరూ సహకరించాలి" అని మంత్రి పేర్కొన్నారు. మండప నిర్వాహకులు మంత్రికి శాలువాతో సన్మానం చేశారు., ఈ పూజా కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, చిగురుమాడి సింగిల్ విండో చైర్మన్ చెట్టి మల్ల రవీందర్, కొండాపూర్ గ్రామ సర్పంచ్ మార్కరాజు, కేడడం లింగమూర్తి, గ్రామ వార్డు సభ్యులు, భక్తులు తదితరులు ఉన్నారు

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
బుధవారం 23.09.2026
www.mudranews.in | @mudranews



### పండ్లను జ్యూస్‌గా కాకుండా తినండి

అధికంగా పండ్ల రసాలు తీసుకోవడం కంటే పరిమిత మోతాదులో పండ్లను పూర్తిగా తినడం మెరుగైన ఎంపిక.



# గణనాథుని మండపాల్లో ప్రత్యేక పూజలు, అన్నదానాలు

### వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** భువనగిరి గంజ్ లో గల స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో 48వ సంవత్సరం గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం మహా అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి పీసీసీ కమిటీ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేజ్ రేహ్మాన్ చిస్తి, స్థానిక కౌన్సిలర్లు స్వాతీ మహేష్, సరగడ రాజ్యలక్ష్మి అమర్నాథ్, నాకోటి నాగు కాంగ్రెస్ నాయకులు రఘుబాబు, శివ కుమార్, భువనగిరి గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ నాగభూషణం, జిల్లా ఉత్సవ కమిటీ చైర్మన్ పసుపునూరి నాగభూషణం, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మార్త వెంకటేశం, వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు కూరెల్ల విశ్వం, సంఘ సభ్యులు పసుపునురి మనోహర్, బాదం వెంకటేశ్వర్లు, మంచి కంటి రవికుమార్, మంచాల రమేష్, ఎడవెల్లి నవీన్, జూలూరు కిరణ్, లెంకలపల్లి శ్రీధర్ పాల్గొన్నారు.

### వినాయక నగర్ లో..

**ముద్ర దేవరకొండ:** మహా గణనాథుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని గణేష్ శోభాయాత్రను ప్రజలందరూ



ప్రశాంతంగా జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణేష్ ఉత్సవ కమిటీలు పోలీసులకు సహకరించాలని గణేష్ నిమజ్జన సమయంలో యువత అప్రమత్తంగా ఉండాలని ఎస్సై అజ్మీర రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని వినాయక నగర్ 2 ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సోమవారం ఎస్ఐ సందర్శించి మహా గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఎస్ఐను శాలువాతో ఘనంగా సన్మానించారు. వారివెంట మావిళ్ల లక్ష్మీనారాయణ, మారం అశోక్ రెడ్డి, హెచ్చ శ్రీరాములు, నీలా ప్రవీణ్ కుమార్, పెద్దన్న, ముత్యపు



రెడ్డి, తోటపల్లి వెంకటయ్య, మాద్దుల యాదగిరి, లింగంపల్లి అంజి, శ్రీను తదితరులు పాల్గొన్నారు,

### విఘ్నేశ్వరుని సేవలో మున్సిపల్ వైస్ చైర్మన్

**ముద్ర ప్రతినిధి, మెదక్:** మెదక్ పట్టణంలోని నవాబ్‌పేట్ లో శ్రీ బాల బాలల గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్ దొంతి లక్ష్మి ముత్యం గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు. కౌన్సిలర్ దొంతి లక్ష్మి ముత్యం గౌడ్‌లను శాలువాలతో సన్మానించారు.

# దివ్యాంగ విద్యార్థుల సంరక్షణ బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలి

### జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ భాస్కర్ రావు

**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** దివ్యాంగ విద్యార్థుల సంరక్షణను తల్లిదండ్రులు బాధ్యతగా తీసుకోవాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.మంగళవారం రాయగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష, అలింకో (అలింకో) సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో విద్యాశాఖ నిర్వహించిన దివ్యాంగ విద్యార్థుల ఉపకరణాల గుర్తింపు శిబిరాన్ని ఇంచార్జ్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు విద్యే అత్యంత ముఖ్యమైన సాధనమని, చదువు వారిని జీవితంలో స్థిరపడేలా చేసి సమాజంలో ఆత్మగౌరవంతో జీవించేలా చేస్తుందని అన్నారు. యు.డి.ఐ.డి. లేదా సదరం సర్టిఫికెట్ ఉన్న ప్రతి అర్హుడికి దివ్యాంగ పెన్షన్ మంజూరు చేయడానికి చర్యలు తీసు




కుంటామని తెలిపారు. దివ్యాంగ విద్యార్థుల విద్యనువయస్సుతో ముడిపెట్టవద్దని తల్లి దండ్రులకు సూచించారు. సాధారణ పాఠశాలలో చదువుకునే వయస్సు దాటిన వారు తెలంగాణ ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేయవచ్చని తెలిపారు. ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్‌కు రెగ్యులర్ పాఠశాల సర్టిఫికెట్‌తో సమానమైన విలువ ఉంటుందని పేర్కొన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి మాట్లాడుతూ, అలింకో సంస్థ ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులను పరీక్షించి, వారి అవసరాలకు అనుగుణంగా ఉచితంగా ఉపకరణాలను అందజేస్తుందని తెలిపారు. సంస్థ అందించే ఉపకరణాలను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సక్రమంగా వినియోగిస్తూ విద్యార్థుల అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ గుర్తింపు శిబిరంలో జిల్లాలోని 12 మండలాల నుంచి హాజరైన 122 మంది దివ్యాంగ విద్యార్థులకు వివిధ రకాల ఉపకరణాలను అందించేందుకు అలింకో ప్రతినిధులు గుర్తింపు ప్రక్రియ పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహిత విద్య సమన్వయకర్త పెసరు లింగారెడ్డి, భువనగిరి మండల విద్యాధికారి రంగరాజన్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అండాలు, ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులు శివరాజు, షాజహాన్, నరేష్, జ్యోతి, ఐఈఆర్పీలు సంధ్యారాణి, బాలరాజు, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, సత్యం, సుజాత, షబానా, రాణి, సరళ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన





**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** భువనగిరి పట్టణంలోని పెద్ద చెరువును మంగళవారం జిల్లా ఇంచార్జీ కలెక్టర్ భాస్కర్ రావు సందర్శించి, వినాయక నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా నిమజ్జన ప్రాంతంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నిమజ్జన సమయంలో భద్రతా చర్యలు, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, లైటింగ్ తదితర సౌకర్యాలను పర్యవేక్షించాలని తెలిపారు. భక్తులు జాగ్రత్తగా ఉంటూ క్రేన్ల ద్వారా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేయాలన్నారు. గజ ఈతగాళ్లు చెరువు వద్ద అందుబాటులో ఉండాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు కలగకుండా భార్గేటింగ్ చేయాలన్నారు. అలాగే నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ కమిషనర్ ప్రకాష్ రెడ్డి, డి.ఈ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### ఏర్పాట్లు పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్

భువనగిరి పట్టణంలో నెలకొన్న గణనాథుల నిమజ్జనానికి భువనగిరి పెద్ద చెరువు వద్ద ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ కుమార్ తెలిపారు. మంగళవారం పెద్ద చెరువులో మున్సిపల్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చెరువులో మట్టి రోడ్లను ఏర్పాటు చేయడం, విద్యుత్ అంతరయం కలవకుండా జనరేటర్ లను ఏర్పాటు చేసి చెరువు ఆవరణ పరిసరాలలో పూర్తిగా విద్యుత్ అలంకరణ లైటింగ్స్ మరి ముఖ్యంగా చెరువులో పట్టణ మెయిన్ రోడ్డులో, వివిధ వార్డులలో ప్రధాన కూడలిలలో ఎప్పటి చెత్తాచెదారం పరిసరాలను పరిశుభ్రపరిచేటట్లుగా మున్సిపల్ సానిటేషన్ సిబ్బందితో మూడు విభాగాలుగా డివైడెడ్ చేసి మూడు షిఫ్ట్ గా డ్యూటీలు వేయడం జరిగిందన్నారు. చెరువులో గణేష్ నిమజ్జనం కొరకు పెద్ద క్రేన్లను, ఐదు చిన్న క్రేన్లను చెరువులో ఫిషర్స్ డిపార్ట్మెంట్ సహకారంతో గజ ఈతగాలను పోలీస్ సిబ్బందితో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు 24 గంటలు పోలీస్ బందోబస్తు ఏర్పాటు, శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా అన్ని ఏర్పాట్లు పోలీస్ సహకారంతో ఏర్పాట్లు చేశామని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేష్, కౌన్సిలర్లు పద్మ సోమయ్య, తబస్సుమ్, ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### అదనపు కలెక్టర్ నగేష్

**ముద్ర ప్రతినిధి, మెదక్:** పర్యాటక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ నగేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ చాంబర్లో జిల్లాలో నిర్వహించే ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లు, నిర్వహణపై పర్యాటక, విద్యా, పురావస్తు, అటవీ, ఇతర శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ... చారిత్రక ఆలయాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాలు కల్పించాలని, అందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. యువ టూరిజం క్లబ్ లో నమోదయి ఉన్న విద్యార్థులకు పర్యాటక, వారసత్వ సంపదపై మండల, జిల్లా స్థాయి వ్యాసరచన, చిత్రలేఖన, వక్తృత్వ పోటీలను



నిర్వహించాలని డీఈఓ, డిఐఈఓలకు సూచించారు. సంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు పర్యాటకశాఖ ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. బారీగా జన సమీకరణ చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.పర్యాటక ప్రాంతాలను విద్యుత్ కాంతులతో దేదీప్యమానంగా తీర్చిదిద్దాలన్నారు.ఈ సమావేశంలో పర్యాటకశాఖ అధికారి, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, డిఈఓ రాజు, ఈడీఎం సందీప్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా నాయినేని చంద్రకాంత్ రావు జన్మదిన వేడుకలు



**ముద్ర కూకట్‌పల్లి :** వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకుడు, జర్నలిస్ట్ తెల్ల హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అల్లం మహేష్, ఐక్యత యూత్ అసోసియేషన్ సభ్యులు క్రాంతి, విక్రమ్, వినయ్, సతీష్ తదితరులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కన్నులపండువగా కూచిపూడి నృత్య విభావరి

**ముద్ర, కూకట్‌పల్లి :** కూకట్‌పల్లిలోని వివేకానంద నగర్ కాలనీ అపార్ట్‌మెంట్స్ ప్రాంగణంలో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో, కమ్యూనిటీ హాల్‌లో నెలకొల్పిన వినాయక మండపంలో మయూరి డాన్స్ అకాడమీ సౌజన్యంతో కూచిపూడి నృత్య విభావరి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అకాడమీ నిర్వాహకులు శ్రీదేవి, నందిత పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకలో విద్యార్థినులు, చిన్నారులు ఆధ్యాత్మిక పాటలు, రామదాసు, అన్నమాచార్య కీర్తనలు మరియు గణపతి స్తుతులకు అద్భుతమైన నృత్య ప్రదర్శనలు ఇచ్చి భక్తులను, ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు. కార్యక్రమం అనంతరం ప్రదర్శన ఇచ్చిన నృత్యకారులకు కాలనీ అసోసియేషన్ సభ్యుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళాకారులను అభినందించారు.

## అభివృద్ధి పనులపై మంత్రి తుమ్మల సమీక్ష



**ముద్ర ప్రతినిధి, ఖమ్మం, సెప్టెంబరు 22 :** నియోజకవర్గంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సీపీ సునీల్ దత్‌లతో కలిసి ఆయన వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.మంచుకొండ ఎత్తిపోతల ద్వారా చెరువులను నింపాలని, ఆలస్యమవుతున్న బుగ్గవాగు పథకం పనులను వెంటనే ప్రారంభించాలని మంత్రి సూచించారు. మున్నేరు రక్షణ గోడ భూసేకరణ మినహాయింపు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, కేబుల్ బ్రిడ్జి, మెడికల్ కళాశాల హాస్టల్ భవనాలను వచ్చే నవంబరు నాటికి పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. రబీ సీజన్‌లో నీటి లభ్యతను బట్టి వరి సాగు తగ్గించి, ప్రత్యామ్నాయ పంటలు, ఆయిల్ పామ్ సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు.అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, నవంబర్ 21 నాటికి వెలుగుమట్ల కాలనీలో మౌలిక వసతులు పూర్తి చేసి ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఖమ్మం నగర భవిష్యత్ విద్యుత్ అవసరాల కోసం పదేళ్ల ప్రణాళిక రూపొందించాలని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను వచ్చే జూన్ నాటికి పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. మంజూరైన పనులన్నింటినీ అక్టోబర్ నుంచి ప్రారంభించి, జూన్ వరకు ఉండే పనుల సీజన్‌ను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి



**ముద్ర ప్రతినిధి, ఖమ్మం, సెప్టెంబరు 22 :** ఏదులాపురం మున్సిపాలిటీలో తరుణీ హట్ ప్రాంగణంలో నిర్మాణం జరుపుకుంటున్న ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల భవన పనులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని పరిశీలించిన ఆయన, నాణ్యతా ప్రమాణాల్లో ఎక్కడా రాజీ పడకుండా నిర్మాణాన్ని వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ భవన సముదాయం అందుబాటులోకి వస్తే మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రభుత్వ శాఖల సేవలు ప్రజలకు ఒకే చోట లభించి ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కమిషనర్ ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు తోట వీరభద్రంతో పాటు పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

### గణనాథులను దర్శించుకున్న మంత్రి పొంగులేటి

పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల పరిధిలోని పలు గణపతి మండపాలను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పోక బత్తిని అనిత, వైస్‌చైర్మన్ తమ్మినేని నవీన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బజ్జూరి వెంకటరెడ్డి, తోట వీరభద్రం, ఏదులాపురం మున్సిపాలిటీ అధ్యక్షుడు బానోత్ కిషోర్‌తో పాటు నాయకులు పాల్గొన్నారు.

## దాస్యం వినయ్ భాస్కర్‌పై పోలీసుల దాడి సరైంది కాదు

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**ముద్ర, వరంగల్:** వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో పెచ్చులు ఊడిపడి రోగులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వారికి సరైన వసతులు కల్పించాలనే డిమాండ్‌తో ఆసుపత్రిని సందర్శించేందుకు వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్‌పై పోలీసులు దాడి చేయడం సరికాదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.రోగులను పరామర్శించేందుకు వెళ్తున్న వినయ్ భాస్కర్‌ను పోలీసులు అడ్డుకుని దాడి చేయడం ముమ్మాటికీ పిరికిపంద చర్య అని ఆయన విమర్శించారు. ఈ ఘటనకు ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాలని, దాడికి పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రతిపక్షాల గొంతు నొక్కడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని ఎర్రబెల్లి ఆరోపించారు. పోలీసులు దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని, గతంలో అసెంబ్లీ వద్ద మహిళా ఎమ్మెల్యేలతో పాటు కేటీఆర్, హరీశ్ రావు, తనపైనా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు.ప్రజల పక్షాన నిలబడి సమస్యలను ప్రశ్నించే నాయకుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు బాధాకరమని అన్నారు. రేవంత్ రెడ్డి పాలన దుర్మార్గంగా మారిందని విమర్శించారు.బీఆర్ఎస్ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని, ప్రజా సమస్యలపై పోరాటాన్ని కొనసాగించాలని ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు. దాస్యం వినయ్ భాస్కర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ముద్ర ప్రతినిధి, ఖమ్మం, సెప్టెంబర్ 22:** నగరంలోని బుర్హాన్ పురంలో క్యాంపు కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర 34 మంది లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పేదల ప్రాణాలు నిలిపే ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులపై సైతం సీలింగ్ విధించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు దండా జ్యోతి రెడ్డి, శీలంశెట్టి వీరభద్రం, తోట రామారావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గోమాత యొక్క విశిష్టతపై అవగాహన



**ముద్ర, దేవరకొండ :** కొండ మల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులు గోవు యొక్క విశిష్టత మరియు మన జీవితంలో గోవు నుంచి మనకు పొందే లాభాల గురించి, మన జీవన విధానంలో గోవు యొక్క పాత్ర గురించి, అవగాహన కలిగి రాష్ట్ర స్థాయి ఎంపికకు కృషి చేయాలని పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మల్లెల జనార్దన్ రెడ్డి కోరారు. గో సేవ తెలంగాణ వారి ఆధ్వర్యంలో గోవిజ్ఞాన్ పరీక్ష 2026 ఈ మాసంలో జరుగుతుందని జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు ప్రథమ స్థానంలో ఐదువేల నగదు బహుమతి మరియు రాష్ట్రస్థాయిలో ఎంపిక అయిన విద్యార్థులకు ఒక లక్ష రూపాయల బహుమతి ప్రధానం ఉంటుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కట్టెబోయిన శ్రీనివాసులు, జాన్ నాయక్, సైదులు, అశోక్ కుమార్, సైదా, సరస్వతి, శ్రీదేవి, , నీరజ,, వెంకట్, వసుంధర, ప్రభావతి, నాగమణి,, సుధాకర్, కవిత, శోభారాణి రాధిక సువర్ణ, జగదీశ్వర్, శ్రీకాంత్ రెడ్డి, స్వాతి, దస్రు,ఆంజనేయులు, నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గో సేవ తెలంగాణ సమితి ప్రతినిధులు సంతోష్ శర్మ పాల్గొన్నారు

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
బుధవారం 23.09.2026
www.mudranews.in | @mudranews



**ఫైబర్ ఎక్కువగా తీసుకోండి**

ఆకు కూరలు, కూరగాయలు, హోల్‌గ్రెయిన్స్‌ను ఆహారంలో చేర్చుకోవడం లివర్ ఆరోగ్యానికి మేలు చేస్తుంది.




# గణనాథునికి విశేష పూజలు





### పూజలో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ

**ముద్ర ప్రతినిధి, మెదక్:** గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మ దేవేందర్ రెడ్డి ఆకాంక్షించారు. మెదక్ పట్టణంలోని జమ్మికుంట సూర్య గణేష్ మండలి, వెంకటేశ్వర కాలనీలో ప్రతిష్ఠించిన గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలతో కలిసి కుంకుమార్చనలో పాల్గొన్నారు. గణేష్ మండపం వద్ద నిర్వహించిన అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, కౌన్సిలర్లు దీపక్ కుమార్, జుబెర్ అహ్మద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా నరేందర్, నాయకులు గడ్డమీద కృష్ణగౌడ్, జీవన్‌రావు,లింగారెడ్డి, మాయ మల్లేశం, కిష్టయ్య, సాయి, గణేష్ మండలి సభ్యులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### డీఎస్పీ ప్రత్యేక పూజలు

జంబికుంట సూర్య గణేష్ మండలి వద్ద డీఎస్పీ ప్రసన్నకుమార్, టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు అర్చకులు గణపతి హోమం చేశారు. ప్రత్యేక పూజల అనంతరం నిర్వాహకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు. వెంట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, కో–ఆప్షన్ సభ్యురాలు రాగి వనజ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాధర్, నిర్వాహకులు బి.సంగమేశ్వర్, వి.సంగమేశ్వర్, శ్రీనివాస్, అశోక్, మధు అనుముల, సంగ శ్రీకాంత్, రాజు, గొల్ల కృష్ణ, సాయి కృష్ణ, కొత్త గౌరీతదితరులు పాల్గొన్నారు.

# సిద్ధమైన సెంట్రలైజ్డ్ కిచెన్ పరిశీలించిన కలెక్టర్

**ముద్ర ప్రతినిధి, మెదక్:** ముఖ్యమంత్రి అల్పాహారం పథకం ద్వారా మెదక్, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాలకు అల్పాహారం అందించే సెంట్రలైజ్డ్ కిచెన్ సిద్ధమైందని కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.మంగళవారం మెదక్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో తెలంగాణ ప్రభుత్వం, హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సెంట్రలైడు కిచెన్ షెడ్ సందర్శించారు. కిచన్ సామాగ్రి, కిచెన్ యంత్రాలను పరిశీలించారు. సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. త్వరలో జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా సెంట్రలైజ్ కిచెన్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.ముఖ్యమంత్రి అల్పాహారం పథకం ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వర్తిస్తుందని, దీని ద్వారా పాఠశాలలో నాణ్యమైన



చదువుతో పాటు పౌష్టికమైన అల్పాహారం కూడా అందుబాటులోకి వస్తుందన్నారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా 395 పాఠశాలలోని, 30 వేల మంది విద్యార్థులకు వర్తిస్తుందన్నారు.కలెక్టర్ వెంట డిఈఓ రాజు, తహసిల్దార్ లక్ష్మణ్



బాబు, మెదక్ కిచెన్ ప్లాంట్ మేనేజర్ పునీత్ త్రిపాఠి, హెచ్కెఎం ట్రస్ట్ ఆర్గనైజర్ వీర, డిస్ట్రిబ్యూషన్ మేనేజర్ నవీన్, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం బ్రేక్ ఫాస్ట్ ఇన్చార్జ్ పవన్ కుమార్ తదితరులున్నారు.

# కేసులను సకాలంలో పూర్తి చేయాలి

### హవేలీఘనపూర్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ శ్రీనివాస రావు

**ముద్ర ప్రతినిధి మెదక్:**కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఆదేశించారు. మంగళవారం హవేలీఘనపూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని కేసుల వివరాలు, దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, రికార్డులను పరిశీలించారు. కేసుల దర్యాప్తులో అవసరమైన సాక్ష్యాధారాలను సేకరించి సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.పోలీస్ శాఖకు సంబంధించిన వివిధ అప్లికేషన్లలో డేటాను ఎప్పటికప్పుడు నమోదు చేసి అప్‌డేట్ చేయాలని సిబ్బందికి సూచించారు.గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. నిమజ్జన మార్గాలు, ప్రదేశాల్లో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా బందోబస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్పీ వెంట డియస్పి ప్రసన్న కుమార్, సీఐలు సందీప్ రెడ్డి, కృష్ణమూర్తి, ఎస్సై సత్యనారాయణ, సిబ్బంది ఉన్నారు.



# వినాయక నిమజ్జనానికి ప్రజలు సహకరించాలి

### జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్

### శాంతిభద్రతలు, ట్రాఫిక్, భద్రతకు ప్రత్యేక చర్యలు

**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** వినాయక నిమజ్జనాల సందర్భంగా ప్రజలు పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ కోరారు. జిల్లాలో 2026 వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండలాలు, గ్రామాలు, పట్టణాల్లో సుమారు 4,000 వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారని వీటిలో మంగళవారం వరకు సుమారు 750 విగ్రహాల నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించబడిందన్నారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగియనున్న నేపథ్యంలో బుధవారం జిల్లాలో సుమారు 2,000 నుంచి 3,000 వినాయక విగ్రహాలు నిమజ్జనానికి తరలివెళ్లనున్నాయని వీటిలో భువనగిరి డివిజన్ పరిధిలో సుమారు 800, యాదాద్రి సబ్–డివిజన్ పరిధిలో సుమారు 850, చౌటుప్పల్ సబ్–డివిజన్ పరిధిలో సుమారు 1,350 విగ్రహాలు నిమజ్జనం కానున్నాయని తెలిపారు.నిమజ్జన కార్యక్రమాలు శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు శాఖ అన్ని ముందస్తు చర్యలు చేపట్టిందని జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ మరియు భద్రత కోసం బందోబస్తులో అదనపు ఎస్పీలు–02, డీఎస్పీలు–04, ఇన్స్పెక్టర్లు–15, ఎస్సైలు–30, సుమారు 500 మంది లా & ఆర్డర్ ట్రాఫిక్ పోలీసు, సాయుధ బలగాలు, స్పెషల్ పార్టీ, స్పెషల్ బ్రాంచ్, స్పెషల్ టీమ్స్, ఉమెన్స్ సేఫ్టీ వింగ్, క్రైమ్ టీమ్స్ అధికారులు, సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారని చెప్పారు. పోలీస్ వారికి సహకారంగా ఫైర్ సిబ్బంది, ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది, మున్సిపాలిటీ గ్రామపంచాయతీ ఎలక్ట్రిసిటీ మరియు తదితర శాఖల సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.భువనగిరి పట్టణంలో ప్రత్యేక ఏర్పాట్లుభువనగిరి పట్టణంలో గణనాథుని శోభాయాత్ర నిర్వహించ




నున్నారు. విగ్రహాల నిమజ్జనం భువనగిరి చెరువులో సురక్షితంగా జరిగేలా పోలీసు శాఖతో పాటు మండపాల నిర్వాహకులు,సంబంధిత శాఖల సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టారు.అదేవిధంగా జిల్లాలోని ముఖ్యమైన నిమజ్జన ప్రాంతాలైన బీబీనగర్ చెరువు, రాయగిరి చెరువు, యాదగిరిగుట్ట నల్లచెరువు, గోధుమకుంట చెరువు, ఆలేరు సాయిగూడెం చెరువు, రాఘవాపురం చెరువు, వలిగొండ చెరువు, సంగెం భీమలింగం కత్వ, రామన్నపేట తుమ్మలగూడెం చెరువు, చౌటుప్పల్ చిన్నకొండూరు చెరువు, మల్కాపూర్ చెరువు, డి. నాగారం చెరువు, మోత్కూరు చెరువు, పోచంపల్లి చెరువు తదితర ప్రాంతాల్లో వివిధ శాఖల సమన్వయంతో నిమజ్జన ఏర్పాట్లు చేశారు.నిమజ్జన ప్రాంతాల్లో క్రేన్లు, గజ ఈతగాళ్లు, లైటింగ్, బారికేడింగ్, సీసీటీవీ కెమెరాలు, ఇతర అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రమాదకర ప్రాంతాల్లో ప్రజలు నీటిలోకి దిగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయబడుతుంది.ప్రజలకు ముఖ్య సూచనలు– వినాయక విగ్రహాల ఊరేగింపులను నిర్ణయించిన మార్గాల్లోనే నిర్వహించాలి.– నిమజ్జన ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన బారికేడ్లను దాటి నీటిలోకి వెళ్లరాదు.– పిల్లలు, వృద్ధులు మరియు మహిళల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.– మద్యం సేవించి వాహనాలు నడపరాదు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తీసుకోబడతాయి.– ట్రాక్టర్లు, లారీలు తదితర వాహనాలపై పరిమితికి మించి వ్యక్తులను ఎక్కించరాదు. వాహనాలపై నిలబడి లేదా ప్రమాదకరంగా ప్రయాణించరాదు.– ఊరేగింపుల సమయంలో అగ్నిప్రమాదాలకు లేదా ఇతర ప్రమాదాలకు కారణమయ్యే విధంగా బాణసంచా వినియోగించరాదు.– డీజే లు, సౌండ్ సిస్టమ్స్ వినియోగంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, సమయ పరిమితులను తప్పనిసరిగా పాటించాలి.– ఇతర మతాల ప్రార్థనా స్థలాలు, ఆసుపత్రులు, సున్నిత ప్రాంతాల వద్ద శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా శబ్దం చేయరాదు.– నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలు, పోలీసు బందోబస్తు మరియు ట్రాఫిక్ సిబ్బందికి ప్రజలు సహకరించాలి.– ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలు లేదా అనుమానాస్పద వ్యక్తులు/వస్తువులు కనిపించినా వెంటనే సమీప పోలీసులకు లేదా డయల్ 112కు సమాచారం అందించాలి.– సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలు, వదంతులను నమ్మవద్దు మరియు వాటిని ఫార్వర్డ్ చేయవద్దు.– నిమజ్జన సమయంలో ప్రజలు క్రమశిక్షణ పాటిస్తూ, ఇతరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉత్సవాలను నిర్వహించాలి.వినాయక నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు జిల్లా8 పోలీసు శాఖ అన్ని చర్యలు చేపట్టింది.ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీలు, యువజన సంఘాలు, నిర్వాహకులు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించి, వినాయక నిమజ్జన వేడుకలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో మరియు సురక్షితంగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ కోరారు.

## ప్రజా, కార్మిక సమస్యలు పరిష్కరించాలి

### సీపీయం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు




**ముద్ర ప్రతినిధి, మెదక్:** రాష్ట్ర ప్రభుత్వం కార్మిక, ప్రజా సమస్యలను పరిష్కరించాలని, రైతులకు వ్యవసాయానికి సరిపడ విద్యుత్ సరఫరా రైతులకు అందించాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మెదక్ కేవల్ కిషన్ భవనంలో పార్టీ జిల్లా విస్తృత సమావేశం ఏ. మల్లేశం అధ్యక్షతన జరిగింది. సభ్యులు చుక్క రాములు మాట్లాడుతూ... పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు అమలు చేయడం లేదని,క్రింది స్థాయిలో కార్మికులే ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లే స్కీమ్ వర్కర్లు, గ్రామ పంచాయతీ కార్మికులు, ఆశా, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం కార్మికులు, మున్సిపల్ కార్మికులు,వీరితో పాటు పరిశ్రమలలో పని చేసే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వం కనీస వేతనాలు అమలు చేయడం లేదని ఆయన అన్నారు. ఎన్నికలకంటే ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తానని,పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు అడివయ్య, జిల్లా కార్యదర్శి కె. నర్సమ్మ, కార్యదర్శి వర్గ సభ్యులు కె మల్లేశం, బమంహేందర్, బసవరాజు, జిల్లా కమిటీ సభ్యులు గౌరీ, మల్లేశం, నాయకులు బాబు, రేవంత్, బాగయ్య, అబ్బీ, లక్షి నర్సయ్య, నరేంద్ర, దుర్గ, కవిత తదితరులు పాల్గొన్నారు.

## రైతు రిజిస్ట్రేషన్ ద్వారా రైతు ఐడీ పొందండి

### కలెక్టర్ ప్రతిమా సింగ్



**ముద్ర ప్రతినిధి, మెదక్:** రైతులు తప్పనిసరిగా రైతు నమోదు చేసుకొని, రైతు ఐడీని పొందాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు.ఇప్పటికే రైతు నమోదు చేసుకున్న రైతులు కింది లింక్‌ను https://tlfr.agristack.gov.in/farmer-registry-tl/#/checkEnrolmentStatus ఓపెన్ చేసి, తమ ఆధార్ నంబర్ నమోదు చేయాలని తెలిపారు. ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌కు వచ్చిన ఓటీపీ నమోదు చేసిన అనంతరం తమ ఫార్మర్ ఐడి నంబర్‌ను తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.సెప్టెంబర్ 30 నాటికి 100 శాతం ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి కావాలన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## క్యాన్సర్‌తో బాధపడుతున్న గిగ్ వర్కర్‌కు ప్రభుత్వ అండ

### సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.2.77 లక్షల ఆర్థిక సాయం

### నిమ్స్‌లో ఉచిత చికిత్స

**ముద్ర, హైదరాబాద్:** క్యాన్సర్‌తో బాధపడుతున్న గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్ మెట్టుకుపల్లి కొండల్ రెడ్డికి తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయనకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ.2,77,500 ఆర్థిక సాయం అందించారు. అలాగే నిమ్స్ ఆసుపత్రిలో అవసరమైన వైద్య చికిత్సను ఉచితంగా అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ (టీజీపీడబ్ల్యూయూ) సభ్యుడైన కొండల్ రెడ్డి దాదాపు పదేళ్లుగా ఉబర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ఇప్పటివరకు 4.76 స్టార్ రేటింగ్‌తో 7,620 ట్రిప్పులు పూర్తి చేసినట్లు యూనియన్ తెలిపింది. అయితే కొంతకాలంగా కాలేయం, ప్యాంక్రియాస్‌కు సంబంధించిన నాలుగో దశ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన ప్రస్తుతం పనిచేయలేని పరిస్థితిలో ఉన్నారు. దీంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఆయనకు పాఠశాలకు వెళ్లే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.వైద్య చికిత్స కోసం సహాయం చేయాలని కొండల్ రెడ్డి ఉబర్ ఇండియాకు విజ్ఞప్తి చేయగా, ఈ విషయం కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి వెళ్లింది. ఆయన చొరవతో సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.2,77,500 చెక్కును కొండల్ రెడ్డికి అందజేశారు.అంతేకాకుండా నిమ్స్ ఆసుపత్రిలో కొండల్ రెడ్డికి అవసరమైన పూర్తి స్థాయి వైద్య చికిత్సను ప్రభుత్వమే ఉచితంగా అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. దీంతో చికిత్సకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు.క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న తమ సభ్యుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవడంపై టీజీపీడబ్ల్యూయూ అధ్యక్షుడు షేక్ సలావుద్దీన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, సీఎంఓ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నిమ్స్ అదనపు మెడికల్ సూపరింటెండెంట్‌పై ఏసీబీ కేసు

### ఆదాయానికి మించిన ఆస్తులున్నాయనే ఆరోపణలతో ఎనిమిది చోట్ల సోదాలు

### రూ.6.13 కోట్ల విలువైన ఆస్తులు, నగదు, బంగారం, వాహనాల గుర్తింపు



**ముద్ర, హైదరాబాద్:** హైదరాబాద్ నిమ్స్ అదనపు మెడికల్ సూపరింటెండెంట్ నోరి లక్ష్మీ భాస్కర్‌పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదైంది. అవినీతి నిరోధక చట్టం–1988లోని సెక్షన్ 13(1)(బి), 13(2) కింద కేసు నమోదు చేసినట్లు ఏసీబీ తెలిపింది. ఈ నేపథ్యంలో మంగళవారం ఆయన నివాసంతో పాటు బంధువులు, స్నేహితులు, బినామీలు, ఇతర సహచరులకు చెందిన మరో ఏడు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది.సోదాల్లో హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో 10 ఫ్లాట్లు, యాదాద్రి, నందిగామ, షామీర్‌పేట ప్రాంతాల్లో నాలుగు ఖాళీ స్థలాలు, ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో 800 చదరపు గజాల ఖాళీ స్థలానికి సంబంధించిన పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు బ్యాంకు ఖాతాల్లో రూ.41 లక్షలు, పోస్టాఫీసుల్లో రూ.12 లక్షల డిపాజిట్లు, ప్రైవేట్ ఆర్థిక సంస్థల్లో రూ.1.50 లక్షల పెట్టుబడులకు సంబంధించిన వివరాలను గుర్తించారు.సోదాల సమయంలో రూ.35 లక్షల నగదు, రూ.29.55 లక్షల మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు, సుమారు 517.8 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. జాగ్వార్, ఆడి, టాటా నెక్సాన్ తదితర నాలుగు కార్లు, రాయల్ ఎన్‌ఫీల్డ్, వెస్పా, యాక్టివా, యమహా కంపెనీలకు చెందిన నాలుగు ద్విచక్ర వాహనాలు, సుమారు రూ.5 లక్షల విలువైన ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను గుర్తించారు.స్వాధీనం చేసుకున్న స్థిర, చరాస్తుల మొత్తం విలువ సుమారు రూ.6.13 కోట్లుగా ప్రాథమికంగా అంచనా వేసినట్లు ఏసీబీ పేర్కొంది. అయితే మార్కెట్ విలువ పత్రాల్లో పేర్కొన్న విలువ కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉందని తెలిపింది.డీఆర్‌టీ ముందు వివాదంలో ఉన్న ఓ ఫ్లాట్ కొనుగోలు కోసం రూ.1.30 కోట్లు పెట్టుబడి పెట్టినట్లు, వివిధ వ్యక్తులకు చేతివడ్డీగా మరో రూ.1.33 కోట్లు అప్పుగా ఇచ్చినట్లు దర్యాప్తులో గుర్తించినట్లు అధికారులు తెలిపారు.గుర్తించిన ఆస్తులు, పెట్టుబడులు, నగదు తదితర అంశాలపై తదుపరి ధ్రువీకరణ కొనసాగుతోందని, కేసు దర్యాప్తులో ఉందని ఏసీబీ వెల్లడించింది.

Printed, Published and owned by Aliminati Indra Reddy Printed at M/s. Kakatiya Printers, 2-24-96/6, Plot No. 26 & 27, L.N. Colony, New IDA, Uppal, Hyderabad500039, Medchal Malkajgiri Dist., Telangana and Published from H.No.7-32/B, Flat No. 202, Sri Sai Heights, Sri Sai Nagar, Street No. 8, Hasbiguda, Medchal Malkajgiri District, Hyderabad 500007, Editor: Y Narender Reddy, RNI. Reg.No.TELTEL/2013/50413. e mail: mudradaily@gmail.com, Cell 9949193555